


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

జగన్ పని అయిపోయిందని వైసీపీ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. తాడేపల్లి కొంప గేట్లు బద్దలుకొట్టే బాధ్యత మనందిరిపై ఉంది. ఢిల్లీలో ఉన్న వైసీపీ ఎంపీలు కూడా జగన్‌కు బైబై అంటున్నారు. 151 సీట్లు గెలిచి జగన్ ఏం సాధించారు. జగన్ కొత్త పథకం తీసుకొచ్చారు. ఎమ్మెల్యేల బదిలీ పథకం - ఒకరింట్లో చెత్త తీసుకొచ్చి పక్కింటి వద్ద వేస్తే బంగారం అవుతుందా? ఈ నియోజకవర్గంలో పనిచేయని వాళ్లు పక్క నియోజకవర్గంలో చేస్తారా? ఎమ్మెల్యేల బదిలీ తీసుకొచ్చినపుడే జగన్ ఓటమిని ఒప్పుకున్నట్లే.

- నారా చంద్రబాబునాయుడు

కార్యకర్తలే మాకు కొండంత బలం - భువనేశ్వరి

7

మంత్రి జోగికి అనుకూలంగా పోలీసుల బదిలీలు: అశోక్‌బాబు

10

కదం తొక్కిన కర్షకులు ఢిల్లీ ఛలో ఉద్రిక్తం

18

# రోజుకో మోసం.. పూటకో అబద్ధం



- వివరాలు 2లో..



31 కౌంట్‌డౌన్ కామెంట్రీ

మట్టిలోని మాణిక్యాలను గుర్తించి సానపెట్టి శిక్షణనిస్తే.. గ్రామస్థాయి పిల్లలను అంతర్జాతీయ వేదికలపైమీద చూడొచ్చు. ప్రతీ ఏటా 'ఆంధ్రలో ఇలాగే ఆడుకుందాం'. విశాఖలో జగన్

నువ్ చేసిన పాపాలే
మిన్నాగుల బుసబుసలై!
తరుముతున్న కాలంలో
ఆడలేవు.. ఆంధ్రలోన!!

విపక్షాల ఉరుములు
సొంత చెల్లి చురకలు
రాజకీయ తుపానులో
ఆడలేవు ఆంధ్రలోన!!

గెలుపు తలుపు మూతబడెను
నిశిరాత్రులు కమ్ముకొనెను
దారి తెన్ను కానరాక
ఆడలేవు.. ఆంధ్రలోన!

కాలమంత ఒకతీరుగ
ఉండదులే జగనన్నా!
చంద్రన్నకు ఎదురుపోయి
గెలవలేవు.. ఆంధ్రలోన!!

-మహాదేవ

## మేమున్నాం... అధైర్యపడొద్దు

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో పరామర్శలు
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం

7



## సైకోను తరిమికొడదాం

- సమయం లేదు మిత్రమా.. యుద్ధానికి సిద్ధమా
- బాంబులకే భయపడలేదు
- చిల్లర కేసులకు భయపడతామా
- పాలకొండ శంఖారావం సభలో లోకేష్

5

## పేదలకు బాబు అండ జగన్‌ది పెత్తందారీ పడగ

కురుపాం శంఖారావం సభలో లోకేష్

6

## ఉద్యోగుల, ఇతర బకాయిలపై తక్షణమే శ్వేతపత్రం

*జగన్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు డిమాండ్*

- ఆర్థికమంత్రి లేకుండా ఉద్యోగసంఘాలతో చర్చలా?
- ఆర్థికపరమైన విషయాలు ఎలా కొలిక్కి వస్తాయో సంఘాల నేతలే చెప్పాలి
- మార్చి చివరికి రూ.5,500 కోట్లు జగన్‌రెడ్డి ప్రభుత్వం చెల్లిస్తుందా
- మంత్రి బొత్స మాటలు ఉద్యోగ సంఘాలు ఎలా నమ్ముతున్నాయి?

10

## వైసీపీ పాలనలో భ్రష్టు పట్టిన క్రీడా రంగం

- యువత ఓట్ల కోసమే ఆడుదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి డ్రామాలు
- ఆడుదాం ఆంధ్రా కాదు.. జగన్ చేతుల్లోంచి నుంచి ఆంధ్రని కాపాడుదాం
- మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు ధ్వజం

9

## అప్పుల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలు

- రూ. 2200 కోట్ల వరల్డ్ బ్యాంక్ అప్పు కోసం చదువులు చట్టుబండలు
- ఆ ఒప్పందం మేరకే డీఎస్సీలకు చెల్లుచీటీ
- రాష్ట్రవ్యాప్తంగా 4709 ప్రభుత్వ పాఠశాలలు మూత
- 15,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గండి
- ఎన్నికల ముందు విధిలేక 6,100 పోస్టులతో డీఎస్సీ
- జగన్ ప్రభుత్వాన్ని నిలదీసిన నీలాయపాలెం విజయ్‌కుమార్

11

చైతన్యరథం

# రోజుకో మోసం.. పూటకో అబద్ధం

## జగన్ పాలనపై పాతపట్నంలో నిప్పులు చెరిగిన యువనేత

- టీడీపీ-జనసేన వచ్చాక ఏటా జాబ్ క్యాలెండర్
- మీ బిడ్డనంటూ భూములు లాక్కునే యత్నం
- టీడీపీ తెచ్చిన 100 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశాడు
- సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికీ తెలియాలి
- గతంలో చేసిన మంచిని జనంలోకి తీసుకెళ్లలేకపోయాం
- శ్రీకాకుళం జిల్లాకు పరిశ్రమలు తెస్తాం



పాతపట్నం: రోజుకో మోసం.. పూటకో అబద్ధంలా జగన్‌రెడ్డి పాలన సాగుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. గత నాలుగేళ్ల 10నెలలుగా ఎన్ని కేసులు పెట్టినా ఎత్తిన జెండా దించకుండా,మడమ తిప్పకుండా పార్టీకి కాపుకాసిన పసుపు సైన్యానికి నా నమస్కారాలు అంటూ కార్యకర్తలను లోకేష్ అభినందించారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అంటే విప్లవం.. శ్రీకాకుళం అంటే సింహం. ఉత్తరాంధ్ర ప్రజల రక్తంలోనే కష్టపడేతత్వం ఉంది. దేశంలో ఎక్కడికి వెళ్లినా శ్రీకాకుళం వాసులే ఉంటారు. శ్రీకాకుళం ప్రజల స్పీడే వేరు, మీ పట్టే వేరు. ఎవరైనా మంచిపని చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకుంటారు. ఎవరైనా హాని చేస్తే తాటతీస్తారు. గరిమెళ్ల సత్యనారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు పుట్టిన గడ్డ ఇది. అరసవిల్లి సూర్య దేవాలయం ఉన్న పుణ్యభూమి ఈ శ్రీకాకుళం భూమి. ఇంత పవిత్రమైన భూమిపై ఇక్కడ నేను మాట్లాడటం నా అదృష్టంగా భావిస్తున్నానని లోకేష్ అన్నారు.

### అది అంతిమయాత్ర

జగన్ బిల్డప్ బాబాయి. కోట్లు ఖర్చు పెట్టి యాత్ర-2 సినిమా తీశారు. అది కాస్తా వైకాపా నాయకులకు అంతిమయాత్ర అయింది. ఆ సినిమా చూడటానికి ఎవరూ సిద్ధంగా లేరు. క్వార్టర్ మద్యం ఇచ్చినా చూసే ప్రసక్తే లేదు. జగన్ రెడ్డి సైకో, హిట్లర్. మనం చేసిన మంచి పనులకు రంగులు వేసి తామే కట్టామని బిల్డప్ ఇస్తారు. మనం కొన్న భూమి పత్రాలపైనా జగన్ రెడ్డి ఫోటోలే. సర్వే రాళ్లపైనా జగన్‌రెడ్డి బొమ్మ. మీ బిడ్డ, మీ బిడ్డ అని భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని లోకేష్ దుయ్యబట్టారు.

### తల్లి, చెల్లిని గెంటేశారు

తల్లి, చెల్లే జగన్‌రెడ్డిని నమ్మడం లేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని ఇంటి నుంచి గెంటేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా షర్మిల మాట్లాడితే వైకాపా పేటీఎం కుక్కలు ఇష్టానుసారంగా మొరుగుతున్నాయి. ఎవరికి పుట్టావు అంటున్నారు. ఆమె పెళ్లిళ్లపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. వైఎస్ పరువు కూడా తీసేసే పరిస్థితికి తీసుకువచ్చారు. ఇంట్లో మహిళలకే రక్షణ కల్పించలేని వ్యక్తి మనకు రక్షణ కల్పిస్తాడా? రెండు నెలల్లో జగన్ పని అయిపోతుంది. పేటీఎం బ్యాచ్ పక్క రాష్ట్రానికి పారిపోతారని లోకేష్ అన్నారు.

### గాలిపైనా పన్ను వేస్తారు

జగన్ ను చూస్తే కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తుకు వస్తాడు. బల్లపైన బ్లూ బటన్ నొక్కి రూ.10 మీ ఖాతాల్లో వేసి, కింద ఉన్న రెడ్ బటన్ నొక్కి వంద కట్ చేస్తాడు. కరెంట్ ఛార్జీలు 9సార్లు పెంచి బాదుడే బాదుడు. 3 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, త్వరలో పీల్చే గాలిపైనా పన్ను వేసే వ్యక్తి జగన్. దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్లు తీసుకువచ్చి వాటిపైనా బాదుడే బాదుడు అని లోకేష్ విమర్శించారు.

### 100 సంక్షేమ పథకాలు రద్దు

టీడీపీ తీసుకువచ్చిన 100సంక్షేమ కార్యక్రమాలను రద్దుచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్. మనం ప్రజల్లోకి వెళ్లి సంక్షేమం గురించి చర్చించాలి. ఏపీకి సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. కిలో రూ.2కే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రూ.50కే హార్స్ పవర్ విద్యుత్ అందించారు. చంద్రబాబు వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని చేపట్టారు. దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, పెన్షన్‌లు కట్ చేశారు. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. గిరిజనులకు రావాల్సిన 16 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. టీడీపీ వస్తే గిరిజనులకు జగన్ రద్దుచేసిన సంక్షేమ పథకాలు తిరిగి ప్రవేశపెడతామని లోకేష్ చెప్పారు.

### ఇంటింటికీ వెళ్లాలి

ప్రజలకు మేలు చేసేందుకే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించాం. వచ్చే ఐదేళ్లలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. అప్పటివరకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం. ఐదేళ్లలో ఒక్కో మహిళకు రూ.90 వేలు ఇస్తాం. ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తాం. ఇంట్లో ఎంతమంది పాఠశాలలకు వెళ్లే అంతమంది పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ముగ్గురుంటే రూ.45వేలు వస్తాయి. రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం చేస్తాం. సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికీ ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని లోకేష్ అన్నారు.

### వారి అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లాయి

శ్రీకాకుళం జిల్లాకు జగన్ 60 హామీలు ఇచ్చారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి మాట తప్పారు. వంశధార, నాగావళి, తోటపల్లి ప్రాజెక్టులకు ఒక్క తట్ట మట్టి వేయలేదు. వంశధార-నాగావళిని అనుసంధానం చేసేందుకు చంద్రబాబు ఎంతో కృషి చేశారు. 70శాతం పనులు పూర్తిచేశాం. రోడ్లు, పాఠశాలలు, ఎన్టీఆర్ సుజల వంటి పథకాలు, కిడ్నీ రోగులకు డయాలసిస్ సెంటర్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. పాతపట్నం నియోజకవర్గాన్ని రూ.1400 కోట్లతో అభివృద్ధి చేశాం, 5 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లు పూర్తిచేశాం. మరో 5 ప్రారంభిస్తే ఇప్పుడు నిలిపివేశారు. 10వేల ఇళ్లు కట్టాం. రూ.420 కోట్లు వంశధార నిర్వాసితులకు ఇచ్చాం. ఏకలవ్య పాఠశాలలు, చేనేత భవనాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించాం. సోలార్ ప్లాంట్ లు తీసుకువచ్చి తాగునీరు అందించాం. మినీ స్టేడియం, మోడల్ డిగ్రీ కాలేజ్, మహిళలకు హాస్టల్స్, జూనియర్ కళాశాలకు అవసరమైన భవనాలు నిర్మించాం. నేను మంత్రిగా ఉన్నప్పుడు తండాల్లో దాహార్తిని తీర్చేందుకు సోలార్ ప్లాంట్ లు తీసుకువచ్చి తాగునీరు అందించాం. అయినా 2019 లో ఓడిపోయాం. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోయాం. వారి అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లాయి. ఈ రెండు నెలలు ప్రతి గడప తొక్కాల్సిన బాధ్యత మనపై ఉందని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### ఎవరేం చేశారో చర్చకు సిద్ధం

2019లో వైసీపీ తరఫున గెలిచిన రెడ్డి శాంతి చాలా అనుభవమున్న వ్యక్తి అనుకున్నా. ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేశారా, ఒక్క రోడ్డు వేశారా, ఒక్క ప్రాజెక్టు కట్టారా, నియోజకవర్గానికి ఎవరేం చేశారో చర్చకు సిద్ధం. ఇసుకను దోచేస్తున్నారు. పాఠశాల స్థలాన్ని కొట్టేయాని చూస్తున్నారు. ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యే కంపెనీనే చేయాలి. ఏ పనిలోనైనా కమీషనే. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు కూడా రెడ్డి శాంతి అమ్ముకుంటున్నారు. ఇక్కడి టీడీపీ ఇన్‌చార్జి వెంకటరమణ నన్ను కొన్ని పనులు చేపట్టాలని కోరారు. తన్నే దున్నపోతు జోలికి ఎవరూ వెళ్లరు, పాలిచ్చే ఆవుకు దగ్గరికే వెళ్లి ఇంకా ఎన్ని పాలిస్తారని అడుగుతారు. తన్నే దున్నపోతు వైసీపీ అయితే పాలిచ్చే ఆవు టీడీపీ. పాతపట్నం కు పాలిటెక్నిక్ కళాశాల తీసుకువస్తా. జిల్లాకు ఐటీడీఏ తీసుకువస్తా. మొదటి రెండేళ్లలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తా. అనంతపురం జిల్లాకు కియా మాదిరిగా శ్రీకాకుళం జిల్లాకు పరిశ్రమలు తీసుకువస్తాం. పాతపట్నంకు పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటా. ఉత్తరాంధ్రకు సెజ్ తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాదని లోకేష్ హామీ ఇచ్చారు.

### ఎక్కడ దాక్కున్నా వదలం

మనపై అనేక కేసులు పెట్టారు. రౌడీషీట్లు కూడా ఓపెన్ చేశారు. నాపై 22కేసులు పెట్టారు. ఇక్కడ ఉన్న కార్యకర్తలను అడుగుతున్నా.. నా కంటే ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయి? నాపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. ఎవరిపై ఎక్కువకేసులు ఉంటే ఎన్నికలయ్యాక వారికి అంతపెద్ద నామినేటెడ్ పోస్టులు ఇస్తా. ఈ కేసులు రేపు ఉండవు. చట్టాన్ని అతిక్రమించిన అధికారుల పేర్లు రెడ్ బుక్‌లో రాసుకున్నా. వారికి చక్రవడ్డీతో సహా చెలిస్తాం. రెడ్‌బుక్ పైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. అయినా తగ్గేది లేదు. అక్రమాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. ఎన్ని కేసులైనా పెట్టుకోండి, భయపడేది లేదు. బాంబులకే భయపడలేదు. కేసులకు భయపడతామా?

ఎన్టీఆర్ దేవుడు, చంద్రబాబు మన రాముడు, వైకాపా నాయకులకు నేను మూర్ఖుడిని. అధికారంలోకి వచ్చాక వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను వదిలిపెట్టబోం. జ్యుడీషియరీ ఎంక్వైరీ వేసి జైలుకు పంపిస్తాం. వైసిపి దొంగలు ఇతర రాష్ట్రాలకు పారిపోయినా పట్టుకువచ్చి జైలుకు పంపిస్తానని లోకేష్ స్పష్టం చేశారు.

### చిచ్చుకు పేటీఎం బ్యాచ్ యత్నాలు

సూపర్ -6 హామీలు ప్రతి గడపకు తీసుకెళ్లాలి. ఈ కేలండర్లు ప్రతి ఇంటికి అందించాలి. ఎవరు కనిపించినా సూపర్ -6 హామీల కార్డు ఇవ్వాలి. బాదుడే బాదుడు, బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ వంటి పార్టీ కార్యక్రమాల్లో ఎవరు బాగా చేస్తే వారికే నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. చంద్రబాబు అరెస్ట్ సమయంలో పవన్ కల్యాణ్ రాష్ట్రానికి వస్తుంటే విమానానికి పర్మిషన్ క్యాన్సిల్ చేశారు. కారులో వస్తుంటే బోర్డర్ లో ఆపేశారు. టీడీపీ-జనసేన మధ్యలో చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ ప్రయత్నిస్తారు. అందరూ అప్రమత్తంగా ఉండాలి. ఇరుపార్టీల పెద్దలు అభ్యర్థులను నిర్ణయిస్తారు. నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉంది. టీడీపీ అధికారంలోకి వస్తే వంశధార నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ అందిస్తాం. పెండింగ్ లో ఉన్న ఆసుపత్రిని పూర్తిచేసే బాధ్యత తీసుకుంటాం. రెండు నెలలు ఓపికపట్టండి. టీడీపీ-జనసేన ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని లోకేష్ అన్నారు.

### కార్యకర్తలే టీడీపీ బలం

టీడీపీ అంటే కార్యకర్తల పార్టీ. నేతలు పార్టీలు మారవచ్చు. కార్యకర్తలు మాత్రం పసుపు జెండాను ఏనాడూ వీడలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ మారలేదు. 2014లో ఎవరూ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమ విభాగం ఏర్పాటుచేశాం. రూ.2 లక్షల ప్రమాదబీమా కల్పించాం. దీనికింద వంద కోట్లు ఖర్చు చేశాం. కార్యకర్తల పిల్లలను కూడా మా తల్లి భువనేశ్వరమ్మ చదివిస్తున్నారు. నాకు అక్క చెల్లెమ్మలు లేరు. నాకు అన్న ఎన్టీఆర్ 60 లక్షల మంది కార్యకర్తలను ఇచ్చారని లోకేష్ అన్నారు.

### జగన్‌కు నిజం చెప్పకూడదనే శాపం

జగన్‌రెడ్డికి ఒక శాపం ఉంది. నిజం చెబితే ఆయన తల పగిలిపోతుంది. మోసానికి ప్యాంట్, షర్ట్ వేస్తే అది జగన్‌రెడ్డి. పాదయాత్రలో దొరికిన ప్రతి మహిళకు ముద్దులు పెట్టారు. తర్వాత గుద్దులు గుద్దుతున్నారు. జాబ్ కేలండర్ కాస్తా సాక్షి కేలండర్ లా మారింది. డీఎస్సీ మోసం, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ మోసం, విదేశీ విద్య మోసం, 6500 కానిస్టేబుల్ పోస్టులు ప్రతి ఏడాది భర్తీ చేస్తామని చెప్పి మాట తప్పారు. 45ఏళ్లు దాటిన ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తామన్నారు. ఇచ్చారా? బీసీ, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్స్ మూసేశారు.ఎన్నికలకు ముందు డీఎస్సీ అంటూ మరో మోసం చేస్తున్నారు. ఇప్పుడు కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉంది. సమయం లేకపోవడమే కాదు.. పోస్టులు కూడా తక్కువ. ఇది ప్రజలకు జగన్‌రెడ్డి చేసిన మోసం కాదా? హేతుబద్ధీకరణ పేరిట ఉపాధ్యాయుల పోస్టులు భారీగా తగ్గించాడు. ఎన్నికలకు కనీసం నాలుగు నెలల ముందు వరకు కూడా గ్రూప్-2 విడుదల చేయలేదు. కేవలం రెండు నెలల ముందు విడుదల చేస్తున్నారు. లక్షలు లక్షలు పెట్టి కోచింగ్ లు తీసుకుంటే కేవలం 800 గ్రూప్ -2 పోస్టులు భర్తీ మాత్రమే భర్తీ చేస్తున్నారు. దీనికి 5లక్షల మంది పోటీపడుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, పెండింగ్ పోస్టులన్నీ భర్తీ చేసే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసు కుంటుంది. రెండు నెలలు ఓపికపట్టండి, టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుంది. నిరుద్యోగులు అధైర్యపడవద్దు. లక్షలు ఖర్చుపెట్టి కోచింగ్‌లు తీసుకుంటున్నారు. ఉద్యోగాలు లేక రాష్ట్రంలో పెద్దఎత్తున నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రతి సంవత్సరం జాబ్ కేలండర్ ఇస్తాం. డేట్, టైం రాసుకోండి. జగన్ లా పరదాలు కట్టుకునే వెళ్లే బ్యాచ్ కాదు నేను.. ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తిని. రెండు నెలలు ఓపిక పడితే అందరినీ ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### 'నిషా'దాంత నిషేధం!

లోకమంతా నవ్వుతోంది!
-ఆంధ్ర రాష్ట్రంలో జగన్ పాలనకు అద్దంగా నరిపోయే తెలుగు నానుడి ఇది.
2019 ఎన్నికలకు ముందు ట్రైలర్, ఆ తరువాత మెయిన్ పిక్చర్‌లో జగన్ ప్రచారంచిన ప్రధాన హామీ -మద్య నిషేధం. అక్క చెల్లెమ్మలు బాధపడుతుంటే చూడలేనని 'అంచెలంచెలుగా' మద్య నిషేధం అమలు చేస్తానన్నాడు. ... 2024 ఎన్నికల్లో ఓటు అడిగే నైతికత లేదని ... ఇప్పుడు ఎన్నికల సభల్లో ఆ ఊసే ఎత్తడం లేదు.

మద్యం అమ్మకాలే ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు. ... ప్రెసిడెంట్ మెడల్, స్పెషల్ స్టేటస్, ... జె-బ్రాండ్ లిక్కర్ ... 2.5 లక్షల సంక్షేమానికి ... ఎవరికి లాభం?

మద్య నిషేధాన్ని అటకెక్కించిన ప్రభుత్వానికి ... 43 వేల బెల్టు షాపులు తొలగించారా, మద్యం దుకాణాలు 4,380నుంచి 2,934కు తగ్గించారా ... 1.10 లక్షల కోట్ల ఆదాయం ... రూ.25 వేల కోట్లకు పైగా రుణాలు ... జగన్?

మద్యం కారణంగా రాష్ట్రంలో ... మహిళలపై అత్యాచారాలు, ... జగన్ ఎందుకు సమాధానం చెప్పరు? ... జగన్ -నయవంచనకు కాక మరేమంటారు? రాష్ట్ర ప్రజలే చెప్పాలి.

## మాటకు మాట

**దొంగఓట్లతో రాజకీయాలు చేసే టీడీపీలాగ మేం వ్యవహరించలేం**

- సజ్జల రామకృష్ణారెడ్డి



కామన్ మ్యాన్:



సింగపూరేనా మీరు మాట మాట్లాడుతున్నా సజ్జల..! నీ ... వైసీపీ స్వప్నంలోనే దొంగఓట్లను ... జగన్ ... 'ది బెస్ట్ బయ్యర్' ... 'బెయిల' వేస్తాం. సిద్ధంగా ఉండండి.

# నీది ఆఖరి ఆట!

అసలు ఆడాల్సిన ఆట ... సీఎం జగన్మోహన్ రెడ్డి ... -47 రోజుల్లో ఆడుదాం ఆంధ్ర ... ఆడుదాం ఆంధ్రా ... 



> రాష్ట్రంలో ఐదేళ్లుగా ఆడుతున్న జగన్ ఆటలు ఇక ముగిసాయి. మంగళగిరిలో విశాఖపట్నంలో 'ఆడుదాం ఆంధ్ర' విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమానికి హాజరైన జగన్ -ఏటా ఇలాగే ఆడుదాం ఆంధ్ర నిర్వహించుకుందామని ప్రకటించడం ఆశ్చర్యానికి గురిచేసింది. క్రీడారంగం సహా అన్ని రంగాలను అనుసర్ల పాలనా విధానాలతో నిర్వీర్యం చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్న విషయాన్ని ఇప్పటికే సర్వేలు వెల్లడించాయి. క్రీడారంగాన్ని భ్రష్టుపట్టించిన జగన్, ఏదో ఉద్ధరించినట్టు రోటీన్‌గానే అబద్ధాలు వల్లెవేస్తూ వెళ్లారు.

ఆడుదాం ఆంధ్రలో -గ్రామ, వార్డు సచివాలయ స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా సంబరాలు సాగాయి. మొత్తం 25.41 లక్షలమంది క్రీడాకారులు ... 17,59,263మంది పురుషులు, 7,81,709మంది మహిళా క్రీడాకారులు ... రూ.37 కోట్ల విలువైన స్పోర్ట్స్ కిట్లు ... 12 కోట్ల ... 30 కోట్లు ... 50 కోట్లు ... 14. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ...

2019లో గద్దెనెక్కిన జగన్ ... 34.19 లక్షలమంది క్రీడాకారులు ... 88.6 లక్షల ... 

... ఆడుదాం ఆంధ్ర ... 14 ... -రాష్ట్ర ప్రజలు ...

ఐదేళ్లలో క్రీడారంగాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ ప్రభుత్వం ... -50 రోజుల్లో ఆడుదాం ఆంధ్ర ... 

క్రీడలకు, క్రీడాకారులకు ప్రోత్సాహించే ఉచిత శిక్షణ ... అన్ని ప్రశ్నలకు సమాధానం దొరకదు.

-ప్రకాష్

**క్రీడారంగ అభివృద్ధికి తెదేపా వెచ్చించిన నిధులు**

| S.NO | Year | Expenditure |
|---|---|---|
| 1 | 2014-15 | 126.03 |
| 2 | 2015-16 | 88.46 |
| 3 | 2016-17 | 257.13 |
| 4 | 2017-18 | 322.06 |
| 5 | 2018-19 | 351.71 |
| Total | | 1139.39 |

**క్రీడారంగ అభివృద్ధికి వైసీపీ వెచ్చించిన నిధులు**

| S.NO | Year | Expenditure |
|---|---|---|
| 1 | 2019-20 | 208.84 |
| 2 | 2020-21 | 117.05 |
| 3 | 2021-22 | 103.01 |
| 4 | 2022-23 | 75.84 |
| 5 | 2023-24 | 248.07 |
| 6 | 2024-25 | - |
| Total | | 814.81 |

**ఆది క్రీడా ఘనత..**

- తెదేపా సర్కారు ఐదేళ్లలో 1139.39 కోట్లు వెచ్చించింది.
- శాప్, ఒలింపిక్, క్రీడా సంఘాలతో కలిసి పనిచేసింది.
- రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి జరిగింది.
- ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులను తయారుచేసిన ఘనత.
- మంగళగిరిలో 24 ఎకరాల్లో అంతర్జాతీయ స్టేడియం.
- గోపీచంద్ అకాడమీకి అమరావతిలో 12ఎకరాల భూమి.
- మండల, నియోజకవర్గాల్లో క్రీడా వికాస కేంద్రాలు.
- కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీచంద్, కోనేరు హంపి, పీవీ సింధులకు ప్రభుత్వం విశేష ప్రోత్సాహం.
- క్రీడా ప్రోత్సాహానికి ఏటా బడ్జెట్‌లో నిధులు పెంపు.

**ఇది క్రీడా విధ్వంసం..**

- వైసీపీ సర్కారు ఐదేళ్లలో 814.81 కోట్లు వెచ్చించింది.
- స్పోర్ట్స్ క్లబ్బులకు నిధులేవీ, జగన్ పేరు తప్ప.
- మెగా టోర్నమెంట్‌లు నిర్వహించిన దాఖలాలు లేవు.
- పాఠశాలల్లో క్రీడలకు ఏటా ఇచ్చింది 2 కోట్లే.
- పిల్లలకు క్రీడాపుస్తకాలు, బూట్లు ఇచ్చిన దాఖలాలు లేవు.
- క్రికెట్ అసోసియేషన్ నిధులు వైసీపీ ప్రైవేట్ కార్యక్రమం.
- జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు ప్రోత్సాహం లేదు.
- అవినీతికి నిలయమైన శాప్‌లో సిండికేట్ దందా.
- ఉద్యోగాల స్పోర్ట్స్ కోటా నిర్వీర్యం చేసారు.
- పాత క్లబ్బులు కొనసాగించలేని గోడమీద.

## జగన్ దిక్కుమాలిన పాలనకు నిదర్శనం...
# ఈ గతుకుల రోడ్లు



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి దివాలాకోరు పాలనకు ప్రత్యక్షసాక్షి ఈ రోడ్డు. పాలకొండ నుంచి కురుపాం శంఖారావంసభలో పాల్గొనేందుకు వెళ్తుంటే కంకరపరిచి వదిలేసిన ఈ రహదారి కన్పించింది. విషయమేమిటని స్థానికులను వాకబు చేయగా, కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వకపోవడంతో సగంలో వదిలేసి వెళ్లాడని తేలింది. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లకు రూ.1.80లక్షల కోట్లు బకాయి పెట్టడంతో ఈ ప్రభుత్వంలో పనులు చేయడం తమవల్ల కాదని గుత్తేదార్లు పరారై పోతున్నారు. అధికారపార్టీ నాయకులకు అడ్డగోలుదోపిడీపై తప్ప అభివృద్ధి పనులపై ఆసక్తిలేదు. జగన్ దిక్కుమాలిన పాలనకు ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి?!

– నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి.

# యువనేత నారా లోకేష్ ఉమ్మడి విజయనగరం జిల్లా శంఖారావం

## 14-2-2024 (బుధవారం) కార్యక్రమ వివరాలు

**పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం**

**ఉదయం**

10.15 – అరకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ప్రసంగం.
10.20 – ఉమ్మడి విజయనగరం జిల్లా జనసేన అధ్యక్షురాలు లోకం నాగ మాధవి ప్రసంగం.
10.25 – మన టిడిపి యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
10.32 – పార్వతీపురం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఏ.మోహన్‌రావు ప్రసంగం.
10.34 – పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బోనెల విజయ్ చంద్ర ప్రసంగం.
10.36 – పార్వతీపురం శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
10.56 – పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి.
11.26 – పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా బాబు సూపర్ - 6 కిట్ల అందజేత.
11.28 – పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
11.29 – పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
12.45 – యువనేత నారా లోకేష్ సాలూరు చేరిక.
12.45 – సాలూరు పట్టణంలో భోజన విరామం.

**సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం**

**మధ్యాహ్నం**

2.15 – అరకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కిదారి శ్రావణ్ కుమార్ ప్రసంగం.
2.20 – ఉమ్మడి విజయనగరం జిల్లా జనసేన అధ్యక్షురాలు లోకం నాగ మాధవి ప్రసంగం.
2.25 – మన టిడిపి యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
2.32 – సాలూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త జి.రిషివర్ధన్ ప్రసంగం.
2.34 – సాలూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గుమ్మడి సంధ్యారాణి ప్రసంగం.
2.36 – సాలూరు శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
2.56 – పార్టీ కేడర్ తో యువనేత లోకేష్ ముఖాముఖి.
3.26 – పార్టీ కేడర్ కు లోకేష్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.
3.28 – పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
3.29 – పార్టీకేడర్ తో యువనేత లోకేష్ సెల్ఫీ.
4.00 – యువనేత బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

**బొబ్బిలి నియోజకవర్గం**

**సాయంత్రం**

4.45 – విజయనగరం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున ప్రసంగం.
4.50 – ఉమ్మడి విజయనగరం జిల్లా జనసేన అధ్యక్షురాలు లోకం నాగ మాధవి ప్రసంగం.
4.55 – బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టిడిపి యాప్‌లో ప్రతిభ కనబర్చినవారికి లోకేష్ అభినందన.
5.02 – బొబ్బిలి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త జి.అప్పలస్వామి ప్రసంగం.
5.04 – బొబ్బిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆర్వీఎస్ కేకే రంగారావు (బేబీనాయన) ప్రసంగం.
5.06 – బొబ్బిలి శంఖారావంలో యువనేత నారా లోకేష్ ప్రసంగం.
5.26 – పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేష్ ముఖాముఖి.
5.56 – పార్టీ కేడర్‌కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
5.58 – టిడిపి కార్యకర్తలచే యువనేత లోకేష్ ప్రతిజ్ఞ.
5.59 – పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
6.00 – రోడ్డుమార్గం ద్వారా రాజాం ప్రయాణం.
6.40 – రాజాం చేరుకుని, అక్కడ బస చేస్తారు.

## క్యాంప్ ఆఫీస్ క్లర్క్...
# రెడ్ హ్యాండెడ్‌గా బుక్

– సజ్జలపై ధూళిపాళ్ల వ్యంగ్యం




అమరావతి: రాష్ట్రంలో అధికార వైసీపీ నేతలు ఓటర్ల జాబితాలో పలు అక్రమాలకు పాల్పడుతూ, దొంగ ఓట్లను భారీగా నమోదు చేయిస్తున్నారు. తాజాగా.. సకలశాఖల మంత్రిగా వ్యవహరించే ప్రభుత్వ సలహాదారు, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి రెండు నియోజకవర్గాల్లో ఓట్లను నమోదు చేయించుకుని అడ్డంగా బుక్కయ్యారు. ఈ విషయంపై తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. క్యాంప్ ఆఫీస్ క్లర్క్...రెడ్ హ్యాండెడ్‌గా బుక్ అయ్యారు. రెండు చోట్లా ఓట్లతో సలహాల రెడ్డి అడ్డంగా దొరికారు. రెండు ప్రాంతాల్లో రెండు ఓట్లతో క్యాంపు ఆఫీస్ క్లర్కు అడ్డంగా పట్టుబడ్డారు. పొన్నూరులో ఒక ఓటు, మంగళగిరిలో మరో దొంగ ఓటు నమోదు చేశారంటూ సజ్జల కుటుంబానికి చెందిన ఓట్ల వివరాలను ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పోస్ట్ చేశారు.

పొన్నూరు, మంగళగిరి నియోజకవర్గాల్లో రెండు చోట్లా సజ్జల, ఆయన భార్య, కుమారుడు, కోడలి పేరుతో ఓట్లు ఉన్నాయంటూ బూత్ నెం, వరుస సంఖ్యలతో సహా ధూళిపాళ్ల వివరాలు పోస్ట్ చేశారు.

పొన్నూరు నియోజకవర్గంలో:
బూత్ నెంబర్ 31, నంబూరు
వరుస సంఖ్య: 789, 800, 801, 802
మంగళగిరి నియోజకవర్గం:
బూత్ నెం: 132, కాజ
వరుస సంఖ్య: 1089, 1090, 1091, 1105

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

### ఎన్నికల్లో డబ్బు వెదజల్లేందుకు నిధుల మార్గాలు అన్వేషిస్తున్న చంద్రబాబు... కోట్లకు టికెట్లు...

– సాక్షి వార్త

### నిప్పులాంటి నిజం



- 175 స్థానాలకు 175 స్థానాలు గెలుపు సాధ్యమే... క్షేత్రస్థాయిలో మనకు సానుకూల సంకేతాలు ఉన్నాయని చెబుతున్న జగన్... ఎన్నికల్లో డబ్బు వెదజల్లే వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నారన్నది బహిరంగ సత్యం. మెజార్టీ సీట్లు గెలవడం పక్కన పెడితే, అసలు ఆ పార్టీకి చాలా నియోజక వర్గాల్లో అభ్యర్థులే కరువయ్యారు అనేది పచ్చి నిజం.
- ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి పనుల్లో రివర్స్ టెండరింగ్ పద్ధతిని అవలంబించిన జగన్... ఆ పార్టీ నాయకుల టిక్కెట్ల కేటాయింపుల్లోనూ రివర్స్ పద్ధతిని కొనసాగిస్తున్నారు. ఎన్నికల వేళ అభ్యర్థులను ప్రకటించి నెలరోజులు గడవకుండానే మరోసారి రీసర్వే పేరిట వచ్చే ఎన్నికల్లో అవినీతి సొమ్ము వెదజల్లేందుకు సిద్ధమైన మహామేతగాళ్లకు టిక్కెట్లు కేటాయిస్తున్నారు.
- ప్రజా వ్యతిరేక విధానాల నుండి, లక్షల కోట్ల దోపిడీ, వివేకా క్రూర హత్యలో తాడేపల్లి ప్యాలెస్ కుట్రలు, భూకబ్జాలు, దొంగ ఓట్లు కారణంగా వెల్లువెత్తిన ప్రజావ్యతిరేకతతో పాటు లోకేష్ యువగళం పాదయాత్రకు, బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారంటీ, టీడీపీ అధినేత చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓటమి భయంతో నీలిమీడియా సహకారంతో జగన్‌రెడ్డి అసత్యప్రచారానికి తెరలేపారు.
- జగన్ సోదరి షర్మిల చెప్పినట్టు వైఎస్సార్ పార్టీ అంటే వైవి సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, రామ కృష్ణారెడ్డి పార్టీయే కానీ బడుగు జీవుల పార్టీ కాదని స్పష్టమైంది. 63మంది ఎమ్మెల్యేలను మార్చితే అందులో 57 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉన్నారు. ఇందులో ఉన్న 28 మంది ఎస్సీ ఎమ్మెల్యేల్లో 23 మందిని మార్చడం సామాజిక న్యాయం గొంతు కోయడం కాదా?
- రోజారెడ్డిని నగరి వైసీపీ నేతల్లో అత్యధికులు వ్యతిరేకిస్తున్నారు. ఇలాగే వివిధ నియోజకవర్గాల్లో జగన్ సొంత సామాజిక వర్గ ఎమ్మెల్యేల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వారిని మార్చడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఎమ్మెల్యేలు అంటే జగన్‌కు చులకన.
- ఇప్పటికే పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, సింగనమల ఎమ్మెల్యే పద్మావతి, మదకశిర ఎమ్మెల్యే తిప్పే స్వామి, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తమను జగన్‌రెడ్డి చులకనగా చూస్తున్నారని, అవమాన పరుస్తున్నారని బహిరంగంగానే తమ ఆవేదనను వ్యక్తం చేశారు.
- లాండ్, శాండ్ , వైన్, మైన్ మాఫియా, విద్యుత్ చార్జీలతో పాటు అన్ని ధరల చార్జీలు, పన్నులు పెంచి జగన్ ఐదు లక్షల కోట్లు దోపిడీ చేశాడు. ఇలా ప్రజల్లో జగన్‌పై వ్యతిరేకత ప్రబలితే దాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై నెట్టడం దుర్మార్గం కాదా? మార్చాల్సింది జగన్నే గాని దళిత, బలహీన వర్గాల ఎమ్మెల్యే, మంత్రుల్ని కాదు.
- ఇప్పటికే తన దోపిడీ డబ్బు వెదజల్లి, అధికార దుర్వినియోగంతో వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ బెయిల్‌పై తిరుగుతున్న జగన్‌రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదు.

చైతన్యరథం

# సైకోను తరిమికొడదాం





- సమయం లేదు మిత్రమా.. యుద్ధానికి సిద్ధమా
- బాంబులకే భయపడలేదు
- చిల్లర కేసులకు భయపడతామా
- పాలకొండ శంఖారావం సభలో లోకేష్

పాలకొండ: సమయం లేదు మిత్రమా.. యుద్ధానికి సిద్ధమా.. వచ్చే రెండు నెలలు కష్టపడి టీడీపీ-జనసేన కూటమిని గెలిపించాలని రెండు పార్టీల కార్యకర్తలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ రెండు పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీయం బ్యాచ్ సిద్ధంగా ఉంటుంది.. ఆ జిత్తులను తిప్పికొట్టాలి.. మన లక్ష్యం ఒక్కటే ఆంధ్ర రాష్ట్రం నుంచి సైకో జగన్ ను తరిమికొట్టాలని స్పష్టం చేశారు. అసలు ఉత్తరాంధ్ర స్పీడే వేరు. ఎవరైనా మంచిపని చేస్తే జీవితాంతం గుర్తుంచుకుంటారు. చెడు చేస్తే తాట తీస్తారు. మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజు నడిచిన పుణ్యభూమి. ఇలాంటి ప్రాంతానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. జగన్ అర్జునుడు, అభిమన్యుడు కాదు...సైకో, భస్మాసురుడు, సద్దాం హుస్సేన్. టీడీపీ కట్టిన వాటికి వైసీపీ రంగులు వేసుకుంటున్నారని లోకేష్ దుయ్యబట్టారు.

## చిల్లర కేసులకు భయపడతామా

చంద్రబాబులా ఇమేజ్ తెచ్చుకోవాలని జగన్ తెగ ప్రయత్నిస్తున్నాడు. చంద్రబాబు విజనరీ, జగన్‌రెడ్డి ప్రిజనరీ. ఏ తప్పూ చేయని చంద్రబాబును 53 రోజులు జైలుకు పంపారు. లక్ష కోట్లు లూటీ చేసిన జగన్ రెడ్డి త్వరలోనే జైలుకు వెళ్తాడు. జగన్‌కు సవాల్ విసురుతున్నా... అవినీతి ఆరోపణలపై చర్చకు మేం సిద్ధం, మీరు సిద్ధమా? బాంబులకే భయపడని కుటుంబం మాది... చిల్లర కేసులకు భయపడతామా? నేను రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతుంటే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. తప్పు చేస్తే వచ్చి అరెస్ట్ చేసుకోండి. చంద్రబాబుపై దొంగకేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. అరెస్టు చేసినప్పుడు స్కిల్ డెవలెప్మెంట్లో రూ.3 వేల కోట్ల కుంభకోణం అన్నాడు. తర్వాత రూ.3 వందల కోట్ల కుంభకోణం అన్నారు. ఇప్పుడు రూ.27కోట్ల కుంభకోణం అంటున్నారు. చంద్రబాబుపై ఛార్జ్ షీట్ ఇస్తే ఇదేం ఛార్జ్ షీట్ అని కోర్టు కూడా చీకొట్టింది. నిజాయితీకి మారు పేరు చంద్రబాబు. అవినీతిపై చర్చించడానికి నేను సిద్ధం, మీరు సిద్ధమా అని జగన్ కు సవాల్ విసురుతున్నా. చంద్రబాబు జైల్లో ఉంటే ఆయన చేసిన మంచి పనులు రోజుకొకటి బయటకు వచ్చాయి. జగన్ లోపలుంటే ఆయన చేసిన కుంభకోణాలు బయట కొచ్చాయని లోకేష్ ఎద్దేవా చేశారు.

## ప్రజల కోసం రుషికొండ ప్యాలెస్

ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్‌రెడ్డి. మూడు రాజధానులు నాటకమాడి ఒక్క ఇటుక కూడా వేయలేదు. ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. 500 కోట్లతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ రూ.500 కోట్లతో పేదలకు వేల ఇళ్లు కట్టవచ్చు. రోడ్లు వేయవచ్చు. నియోజకవర్గాల రూపురేఖలు మార్చవచ్చు. రేపు ఆ ప్యాలెస్‌ను ప్రజల కోసం వినియోగించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. విశాఖ రైల్వే జోన్ కు భూములు కేటాయించలేదు. అధికారంలోకి వచ్చాక విశాఖ రైల్వే జోన్ కు భూమి కేటాయిస్తాం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, అలాంటి ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తున్నారు. అవసరమైతే ఆ ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. రైల్వే జోన్ కు భూములు కేటాయించని వ్యక్తి జగన్. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు ఆ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారు. అవసరమైతే ఉక్కు ఫ్యాక్టరీని మన రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## హామీలపై మాటతప్పిన జగన్

జగన్ పాదయాత్ర సమయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి మాట తప్పారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే. రోడ్లు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, పార్కులు నిర్మాణం చేసింది తెలుగుదేశం పార్టీ. నేను పంచాయతీ రాజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు తండాల్లో మంచినీటి సమస్య ఉంటే సోలార్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశాం. 2019లో వైకాపాను గెలిపించారు. అభివృద్ధిని అటకెక్కించారు. 2014లో టీడీపీ ఇక్కడ గెలవకపోయినా పాలకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. రూ192కోట్లతో తోటపల్లి ఆధునీకరణ పనులు చేశాం. 22కోట్లతో జంపర్ కోట రిజర్వాయర్ పనులు పూర్తిచేశాం. సీతంపేటలో భూగర్భ డ్రైనేజీ, తాగునీరు కోసం రూ.4కోట్లు అనాడు నేను కేటాయించాను. తండాలకు 15ఫీడర్ అంబులెన్స్‌లు కూడా అనాడు టీడీపీ ప్రభుత్వం కేటాయించింది. గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. సీతంపేటలో రూ.3 కోట్లతో పార్క్ కట్టాం. 2019లో వైకాపాను గెలిపించారు. అభివృద్ధిని అటకెక్కించారని లోకేష్ అన్నారు.

## పాలకొండను దోచుకుంటున్నారు

పాలకొండ ఎమ్మెల్యేగా కళావతిని రెండుసార్లు గెలిపించారు. మీజీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? మీరు ఒక్క ఎమ్మెల్యేను గెలిపిస్తే బంపర్ ఆఫర్ లా ఇద్దరు వచ్చారు. నియోజకవర్గాన్ని కేక్‌లా కట్ చేసుకుని ఇద్దరూ పంచుకుంటున్నారు. ఒకవైపు కళావతి, మరోవైపు ఎమ్మెల్సీ విక్రాంత్. ఇద్దరూ ప్రజలను పీడించుకు తింటున్నారు. పాలకొండలో కోట్ల విలువైన భూమిని బినామీ పేర్లతో రాయించుకున్నారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల భూమిని కూడా ఇద్దరు నాయకులు కబ్జా చేశారు. నాగావళి, వంశధార నుంచి పెద్దఎత్తున ఇసుక దోపిడీ చేస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక అనాడు రూ. 700 నుంచి రూ.వెయ్యి ఉంటే నేడు రూ.5వేలకు చేరింది. ఇద్దరూ దోచుకోవడం వల్లే ఇసుక ధర పెరిగిపోయింది. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని పెద్దలు కోరారు. తప్పకుండా చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## అన్ని రోడ్లు వేస్తాం

పాతపట్నం మీటింగ్ తరువాత రోడ్డు మార్గంలో పాలకొండ వస్తుంటే.. మా సెక్యూరిటీ సిబ్బంది ఆంధ్రా రోడ్లు బాగా లేవు, ఒడిశా రోడ్లు బాగున్నాయని, అటు వైపు నుంచి వెళ్దామని చెప్పారు. రెండు నెలలు ఓపిక పడితే అన్ని రోడ్లు వేస్తాం. మొదటి వంద రోజుల్లో జీవో 3 తెచ్చి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలు కూడా ఏర్పాటుచేస్తాం. తోటపల్లి లెఫ్ట్ కెనాల్ పనులు కూడా పూర్తిచేస్తాం. జంపర్ కోట రిజర్వాయర్ పనులు కూడా పూర్తిచేస్తాం. నిలిచిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేస్తాం. అవన్నీ చేయాలంటే టీడీపీ-జనసేన నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత మీరందరూ తీసుకోవాలి. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఏనాడూ మీ ఎమ్మెల్యే నన్ను కలవలేదు. ఒక్క రోడ్డు అడగలేదు. పైపెచ్చు నేను చేస్తుంటే అడ్డుపడ్డారు. మా అభ్యర్థిని గెలిపిస్తే ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటా. సూపర్ -6 హామీలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులపై ఉందని లోకేష్ అన్నారు.







# పేదలకు బాబు అండ

# జగన్‌ది పెత్తందారీ పడగ

## కురుపాం శంఖారావం సభలో లోకేష్



**అధికారంలోకి రాగానే జీఓ-3 తిరిగి తెస్తాం - చంద్రబాబు అంటే బ్రాండ్..జగన్ అంటే జైలు**

**తల్లి, చెల్లి నమ్మరు.. నిన్ను జనమెందుకు నమ్మాలి - బిడ్డ అంటున్నాడని వలలో పడొద్దు**



కురుపాం: ఇచ్చిన హామీలు ఆరు నెలల్లో నెరవేర్చుతానని ఎన్నికల ముందు చెప్పిన జగన్.. మళ్లీ ఎన్నికలు రెండు నెలల్లోకి వచ్చినా వాటిని అమలు చేయలేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. చంద్రబాబు పేదలకోసం పని చేస్తే..జగన్ పెత్తందారుల కోసం పని చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఉమ్మడి విజయనగరం జిల్లా కురుపాంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో అమలు చేసిన విదేశీవిద్య పథకాన్ని జగన్‌రెడ్డి రద్దు చేశాడన్నారు. జగన్ కూతుర్లు విదేశాల్లో చదవచ్చుకానీ, మన గిరిజన బిడ్డలు విదేశాల్లో చదవకూడదా అని ప్రశ్నించారు. గిరిజనుల గొంతును జగన్ కోసేశాడు. 16 సంక్షేమ పథకాలు గిరిజనులకు రాకుండా రద్దు చేశాడు. టీడీపీ - జనసేన అభ్యర్థిని గెలిపించండి మళ్లీ 16 పథకాలు అమలు చేస్తాం. పోరాటాల గడ్డ ఉత్తరాంధ్ర..ఉద్యమాల గడ్డ ఈ ఉత్తరాంధ్ర. రాజులు ఏలిన గడ్డ ఈ ఉమ్మడి విజయనగరం జిల్లా. శ్రీ పైడితల్లి అమ్మవారు వెలిసిన ప్రాంతం. మన్యం వీరుడు అల్లూరి నడిచిన పుణ్యభూమి ఈ ఉమ్మడి విజయనగరం జిల్లా. మంచి మనసుతో ఏ పని ప్రారంభించినా విజయం సాధిస్తాం..అలాంటి మంచి మనసున్న వారు ఉన్న గొప్పనేల ఉమ్మడి ఉమ్మడి విజయనగరం జిల్లా. ఉమ్మడి విజయనగరం జిల్లా వాసులకు రాజకీయ చైతన్యం ఎక్కువ. ఇంత పవిత్రమైన భూమికి వచ్చి మీ ముందు మాట్లాడటం తన అదృష్టమని లోకేష్ అన్నారు.

### జీవో నంబర్-3పై ఎందుకు నిలదీయలేదు

గిరిజన ప్రాంతాల్లో కేవలం గిరిజనులకు మాత్రమే ఉద్యోగ హక్కు కల్పించేలా నాడు చంద్రబాబు జీవో నంబర్-3ను తీసుకొచ్చారు. దాన్ని వైసీపీ ప్రభుత్వం వచ్చాక హైకోర్టు కొట్టేసింది. దానిపై జగన్ కనీసం సుప్రీంకోర్టుకు అప్పీల్ కు వెళ్లలేదు. డిప్యూటీ సీఎంగా పని చేసిన పుష్పశ్రీవాణి జీవో నంబర్-3పై ఎందుకు జగన్ ను నిలదీయలేదు. ఎస్టీ సోదరులకు హామీ ఇస్తున్నా. టీడీపీ ప్రభుత్వం వచ్చాక మళ్లీ జీవో నంబర్-3 ని అమలు చేస్తాం. ఈ మధ్య జగన్ మళ్లీ నేను మీ బిడ్డను అంటున్నాడు..మీరంతా చాలా జాగ్రత్తగా ఉండాలి. జగన్ మీ బిడ్డ అంటున్నాడని అతని వలలో పడొద్దు. మీ బిడ్డను కదా..మీ భూములు కూడా రాసివ్వండని అడుగుతాడని లోకేష్ ఎద్దేవా చేశారు.

### దేనికి సిద్ధం

రోజుకో నాటకం..రోజుకో డ్రామా చేసే వ్యక్తి ఈ జగన్. వెయ్యి కోట్ల ఖర్చుపెట్టి సిద్ధం అని ఫ్లెక్సీలు వేస్తున్నాడు. దేనికి సిద్ధం..ఇసుకను బంగారం చేయడానికి సిద్ధమా. ప్రజల్ని వేధించడానికి సిద్ధమా జగన్. బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, ఆంధ్రాగోల్డ్ మద్యం ధరలు పెంచడానికి సిద్ధమా. చంద్రబాబులా ఇమేజ్ పెంచుకోవడానికి జగన్ తాపత్రయ పడుతున్నాడు..కానీ అది అసాధ్యం. చంద్రబాబు అంటే బ్రాండ్..జగన్ అంటే జైలు. జగన్ ను చూస్తే కోడికత్తి గుర్తొస్తుంది..కానీ చంద్రబాబును చూస్తే కియా కార్లు గుర్తొస్తాయి. ఎక్కడ చూసినా మా నమ్మకం నువ్వే జగన్ అని బోర్డులు పెడుతున్నాడు. సొంత చెల్లి, తల్లి నిన్ను నమ్మడం లేదు..నిన్ను మేమెందుకు నమ్మాలని లోకేష్ ప్రశ్నించారు.

### హామీలేమయ్యాయి..

విజయనగరం జిల్లాకు జగన్ 50 హామీలిచ్చాడు. భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తానన్నాడు.. రామతీర్థం ప్రాజెక్టు పూర్తి చేస్తానన్నాడు. జంఝావతి-చంపావతి నదులు అనుసంధానం చేస్తానని చెప్పాడు. రామభద్రాపురంగడ్డ పూర్తి చేస్తానన్నాడు చేశాడా? సాలూరు బైపాస్, పాలేరు నదిపై డ్యాం నిర్మిస్తానన న్నాడు... స్వర్ణముఖి, చింతగడ్డపై బ్రిడ్జి నిర్మిస్తాన న్నాడు... చేశాడా.. చేయలేదని లోకేష్ అన్నారు.

### పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇచ్చాం

ఉమ్మడి విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసింది టీడీపీనే. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇచ్చాం. భోగాపురం ఎయిర్ పోర్టుకు భూ సేకరణ, రోడ్లు, టిడ్కో ఇళ్లు, కాల్వల ఆధునీకరణ చేశాం. కురుపాంలో టీడీపీ గెలవకపోయినా వందల కోట్లతో అభివృద్ధి చేశాం. తోటపల్లి ప్రాజెక్టుకు రూ.450 కోట్లు కేటయించి సాగు, తాగు నీరు అందించాం. 33 ఎస్టీ గ్రామాలకు నిధులు కేటాయించి బీటీ రోడ్లు వేశాం. సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు నిర్మించామని లోకేష్ చెప్పారు.

### కురుపాంను దోచుకుంటున్నారు

2019లో టిక్ టాక్ ఆంటీని మీరు గెలిపించారు. పుష్పశ్రీవాణిని మీరు గెలిపిస్తే ముగ్గురు ఎమ్మెల్యేలను ఆమె మీకు ఇచ్చింది. పుష్పశ్రీవాణి, తమ్ముడు, భర్త కలిసి కురుపాంను దోచుకుంటున్నారు. జెట్ సోర్సింగ్ నుండి కాంట్రాక్ట్ పోస్టులు దాకా అన్నీ అమ్ముకుంటున్నారు. నాగావళి నది నుండి ఇసుక దోచుకుంటున్నారు. ఆర్ అండ్ బీ, ఐటీడీఏ, ఉపాధి పనులు ఎమ్మెల్యే మరిది రమేష్ బాబు చూసుకుంటున్నాడు. పుష్పశ్రీవాణికి మీరు రెండు సార్లు అవకాశం ఇచ్చారు..మీ జీవితాల్లో మార్పులు వచ్చాయా. గ్రామాల్లో ఏమైనా మార్పు వచ్చిందా..మీకు ఆదాయం పెరిగిందా. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి. పూర్ణపాటు- లావేసి బ్రిడ్జి పూర్తి చేస్తాం. ఏనుగుల వల్ల రైతులు నష్టపోతున్నారు..ఆ సమస్యను పరిష్కరిస్తాం. గుమ్మడి గడ్డ మినీరిజర్వాయర్ పూర్తి చేస్తాం. తోటపల్లి ప్రాజెక్టు అదనపు ఆయకట్టుకు నీరందిస్తాం. జంఝావతి-వట్టిగడ్డ ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### ఎల్లప్పుడూ అండగా ఉంటా

నాడు, నేడు ఎప్పుడూ మీకు అండగా ఉంటా. ఎంత ఆలస్యమైనా సాయంత్రం నా సెల్ ఒకసారి చూసుకుంటా. దొంగ కేసులు పెట్టి నా కార్యకర్తలను జగన్ అరెస్టు చేయించారేమో అని చూస్తాను. కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారు. కార్యర్తలకు బంపర్ ఆఫర్ ఇస్తున్నా..2014 నుండి 19 వరకకు ఎవరు ఎక్కువ కేసులు పెట్టించుకుంటారో వారికే నామినేటెడ్ పదవి ఇస్తానని లోకేష్ ప్రకటించారు.

### ఇంటింటికీ తిరగాలి

క్లస్టర్, యూనిట్, బూత్, మండల అధ్యక్షులకు పిలుపునిస్తున్నా...సూపర్ - 6 పథకాలు ప్రతి ఇంటికి చేరాలి. 5 రోజుల్లో 250 గడపల్లో తిరిగి వివరించాలి. చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో పవనన్న ఏపీకి రావడానికి విమానం బుక్ చేసుకుంటే రద్దు చేశారు. రోడ్డు మార్గాన వస్తుంటే రాకుండా అడ్డుకున్నారు. చంద్రబాబును జైల్లో కలిసిన మరుక్షణమే కలిసి పోటీ చేయాలని పవన్ నిర్ణయించారు. మన నినాదం ఒక్కటే హలో ఏపీ...బైబై వైసీపీ అని లోకేష్ పిలుపు ఇచ్చారు.






# మేమున్నాం... అధైర్యపడొద్దు

## కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా - పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో పరామర్శలు

### - ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం -

పుట్టపర్తి/కదిరి: మేమున్నాం..అధైర్యపడొద్దని తెలుగుదేశంపార్టీ కార్యకర్తల కుటుంబాలకు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి మంగళవారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. మొదటగా పుట్టపర్తి నియోజకవర్గం, పుట్టపర్తి రూరల్ మండలం, నిడుమామిడి గ్రామంలో పార్టీ కార్యకర్త మునిమడుగు బావయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. బావయ్య(60), గత ఏడాది అక్టోబర్ 1న గుండెపోటుతో మృతిచెందారు. భువనేశ్వరిని చూసిన బావయ్య కుటుంబం సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. బావయ్య భార్య రామలక్ష్మి, కుమారులు నాగరాజు, ప్రసాద్ లను భువనేశ్వరి ఓదార్చారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం ఓబుళదేవరచెరువు(ఓడీసీ) మండలం, గాజుకుంటపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త మేకల రామచంద్ర కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. రామచంద్ర(66), గత ఏడాది సెప్టెంబర్ 10న గుండెపోటుతో మృతిచెందారు. రామచంద్ర భార్య కాశమ్మ, కుమారుడు మధులను భువనేశ్వరి ఓదార్చారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు అందించారు. అనంతరం కదిరి నియోజకవర్గం, కదిరి టౌన్, 8వ వార్డులో పార్టీ కార్యకర్త మద్దిగళ్ల ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రకాష్(33), గత ఏడాది సెప్టెంబర్ 12న గుండెపోటుతో మృతిచెందారు. ప్రకాష్ సోదరులు విశ్వనాథ్, సతీష్ లను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం కదిరి నియోజకవర్గం, తనకల్లు మండలం, కొర్తికోట గ్రామంలో పార్టీ కార్యకర్త షేక్ బుడాన్ సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించారు. బుడాన్ సాహెబ్(70), గత ఏడాది సెప్టెంబర్ 25న గుండెపోటుతో మృతిచెందారు. బుడాన్ సాహెబ్ భార్య సైబీ, కుమార్తెలు అమ్మాజాన్, ఆషీలా, కుమారులు చాంద్ బాషా, హుస్సేన్ బాషా, హైదర్ వలి లను భువనేశ్వరి ఓదార్చారు. బుడాన్ సాహెబ్ కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం కదిరి రూరల్ మండలం, ముష్టిపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త బంగి చంద్ర కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్ర(54), గత ఏడాది సెప్టెంబర్ 28న గుండెపోటుతో మృతిచెందారు. చంద్ర భార్య కాంతమ్మ, కుమారుడు కుమార్, కుమార్తె ఈశ్వరమ్మలను ఓదార్చారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. అనంతరం కదిరి నియోజకవర్గం, తలపుల మండలం, తలపుల గ్రామం, ఎగువపేటలో పార్టీ కార్యకర్త చినకొట్ల మహేశ్వర కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. మహేశ్వర(45), గత ఏడాది సెప్టెంబర్ 21న గుండెపోటుతో మృతిచెందారు. మహేశ్వర భార్య కళావతి, కుమారులు సాయినితిన్, రోహిత్ లను భువనేశ్వరి ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పి, రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. పర్యటన అనంతరం కదిరిలో బస ప్రాంతానికి చేరుకున్నారు.









## కార్యకర్తలే మా కుటుంబానికి కొండంత బలం

### - అధికారంలోకి వచ్చేది టీడీపీనే: భువనేశ్వరి

కదిరి: తెలుగుదేశంపార్టీ కార్యకర్తలే మా కుటుంబానికి కొండంత బలం, అండ అని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణం, 8వ వార్డులో పార్టీ కార్యకర్త మద్దిగళ్ల ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం అక్కడ తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, మహిళలతో భువనేశ్వరి మాట్లాడుతూ...మా కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు మాకు అండగా నిలబడింది పార్టీ కార్యకర్తలేనన్నారు. చంద్రబాబును చేయని నేరానికి వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టిన సమయంలో నాకు, నా కుటుంబానికి పార్టీ కార్యకర్తలే ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తల రుణం తీర్చలేనిది. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మేం అండగా నిలబడతాం. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా మనం ఎక్కడా కుంగిపోకుండా, పడిపోకుండా నిలబడదాం. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అని భువనేశ్వరి అన్నారు.



## హాస్టల్ విద్యార్థులతో ముచ్చటించిన భువనేశ్వరి

కదిరి: నిజం గెలవాలి పర్యటనలో భాగంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణానికి వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా



భువనేశ్వరి, 8వ వార్డులో ఉన్న బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. ఆ ప్రాంతంలో పార్టీ కార్యకర్త కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ఆ సమయంలో విద్యార్థులను గమనించి వారి వద్దకు భువనేశ్వరి వెళ్లారు. విద్యార్థులను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని బాగున్నారా అని వారి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. ఎలా చదువుతున్నారు? మంచిగా భోజనం పెడుతున్నారా? అంటూ విద్యార్థులను పలకరించి వారితో కాసేపు సరదాగా గడిపారు. విద్యార్థిని లందరితో కరచాలనం చేసి వారిని ఉత్సాహపరిచారు. వారితో సరదాగా ఫోటో తీసుకున్నారు. మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థినిలకు భువనేశ్వరి సూచించారు.



# కార్యకర్తలను యుద్ధానికి సన్నద్ధం చేసేందుకే శంఖారావం

## - పాతపట్నం సభలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు



పాతపట్నం: రాష్ట్రంలో జగన్‌రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజలందరూ తిరగబడాల్సిన సమయం వచ్చిందని శ్రీకాకుళం టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కార్యకర్తలను రాబోయే ఎన్నికలకు సైనికుల్లా తయారు చేయడానికి లోకేషన్న శంఖారావం పూరించారన్నారు. రేపు రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి ముఖ్యమైన ఎన్నికలు, 2019లో జగన్‌ను ఎన్నుకుని పెద్ద తప్పు చేశాం. ప్రజలంతా అరాచక ప్రభుత్వంపై తిరగబడాల్సిన సమయం ఆసన్నమైంది. భవిష్యత్తులో అవినీతిపరులకు చోటులేకుండా చేయాలి. టీడీపీ-జనసేన కూటమిని ఘనంగా గెలిపించాలి. విస్తీర్ణంలో బాగా పెద్దదైన పాతపట్నం నియోజకవర్గాన్ని టీడీపీ హయాంలో అభివృద్ధి చేసి చూపించాం. ఆనాడు గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు, పెన్షన్లు, పెళ్లికానుక, చంద్రన్న బీమా వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రాష్ట్రానికి ఐటి కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలిచ్చిన ఘనత లోకేష్ ది. జగన్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఎక్కడా లేదు. గ్రావెల్, ఇసుక, మట్టి మైనింగ్‌లో అవినీతి కోసం మాత్రం వైసీపీ నేతలు వాలిపోతున్నారు. అక్రమార్కులను తరిమి కొడితేనే పాతపట్నం నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధ్యం. ఏ కష్టమొచ్చినా మీ వెంట ఉంటానంటూ లోకేష్ భరోసా ఇస్తున్నారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్న వైసీపీ దొంగలను తరిమికొట్టడానికి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిసి పోరాడుతున్నారు. నాశనమైపోతున్న రాష్ట్రాన్ని కాపాడేందుకే వారిద్దరూ చేయిచేయి కలిపారు. గ్రామ, క్షేత్రస్థాయిలో టీడీపీ-జనసేన కార్యకర్తలు కలిసి పనిచేసి వైసీపీని బంగాళాఖాతంలో కలపాలి. రాష్ట్రం మొత్తమ్మీద అతి తక్కువ తలసరి ఆదాయం పాతపట్నం నియోజకవర్గంలోనే ఉంది. ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. జిల్లానుంచి వలసవెళ్లే వారిలో అత్యధికులు పాతపట్నం నియోజకవర్గంవారే ఉన్నారు. మన ప్రభుత్వం వచ్చాక ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలి. యువతకు రుణాలు అందజేసి చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ప్రోత్సహించాలి. నియోజకవర్గ పరిధిలో గిరిజన గ్రామాలు అధికంగా ఉన్నాయి, ఈ ప్రాంతంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి. గిరిజనగ్రామాల ప్రజలు నమ్మి వైసీపీకి ఓటు వేసినందుకు నిండా ముంచేశారు. గతంలో వంశధార నిర్వాసిత గ్రామాల్లో 431కోట్ల యూత్ ప్యాకేజీ అందించిన ఘనత చంద్రబాబునాయుడిది. ఎన్నికలప్పుడు అడ్డగోలుగా హామీలిచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక పంగనామాలు పెట్టి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి చంద్రబాబు- పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలి. పాతపట్నంలో రాజధాని ఎక్స్‌ప్రెస్ ఆపేలా చర్యలు చేపడతాం. సమస్యలపై పార్లమెంటులో పోరాడుతున్నా. శంఖారావంతో రాష్ట్రవ్యాప్తంగా విజయుడై లోకేషన్న మళ్లీ మా ప్రాంతానికి రావాలని కోరుకుంటున్నానని రామ్మోహన్‌నాయుడు ఆకాంక్షించారు.

# జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్ధం

## - పాతపట్నం జనసేన ఇన్‌చార్జి చైతన్యం

పాతపట్నం: సీఎం జగ్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని పాతపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి గేదెల చైతన్యం అన్నారు. ఆదివారం పాతపట్నంలో జరిగిన శంఖారావం సభలో మాట్లాడుతూ పులివెందుల పిల్లి సిద్ధం అంటూ మొరుగుతున్నాడు, దేనికి మీరు సిద్ధం అని ఎద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించినందుకు సిద్ధపడుతున్నారా? ఇసుక లేకుండా చేసి 50లక్షల మంది కార్మికులను రోడ్డున పడేసినందుకు సిద్ధం అంటున్నారా? ప్రత్యేక హోదా తాకట్టు పెట్టినందుకా? పోలవరంను సర్వనాశనం చేసినందుకా? శంఖారావం సాక్షిగా చెబుతున్నాం... మేము సిద్ధం జగన్‌ను ఇంటికి పంపడానికి. నదీజలాలు ఉన్నా పాతపట్నం నియోజకవర్గంలో గుక్కెడు నీటికోసం ఇబ్బంది పడే గ్రామాలు ఉన్నాయి. వంశధార నిర్వాసిత గ్రామాలకు సరైన పరిహారం ఇవ్వకుండా మొండిచేయి చూపారు. 100 మీటర్ల బ్రిడ్జి కూడా ఏర్పాటుచేయలేని స్థితిలో అసమర్థ వైసిపి ప్రభుత్వం ఉంది. జగన్‌ను ఇష్టమొచ్చినట్లుగా తిట్టిన ధర్మాన ప్రసాదరావుకు మంత్రి పదవి ఇచ్చారు, కోడి రామ్మూర్తి స్టేడియంను గాలికొదిలేశారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రీడలకు ప్రోత్సాహం కల్పించాలి. జిల్లాకు చెందిన మంత్రి సీదిరి అప్పలరాజు సొంత సామాజికవర్గానికి ఫిషింగ్ హార్బర్ కట్టలేని దద్దమ్మ. స్థానిక ఎమ్మెల్యేరెడ్డి శాంతి... ఆమె పేరులో తప్ప పాతపట్నం ప్రజల్లో శాంతి లేదు. సమస్య చెప్పుకోవడానికి ఆమె వద్దకు వెళితే అందుబాటులోకి రారు. 2024లో టిడిపి-జనసేన శ్రేణులు ఎమ్మెల్యేను తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. పార్లమెంటులో మన ప్రాంతవాణిని బలంగా విన్పించిన నేత రామ్మోహన్‌నాయుడు. యువగళం పాదయాత్ర స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువతలో చైతన్యం నింపారు. రాష్ట్రంలో కూల్చేవాడు జగన్మోహన్‌రెడ్డి, నిర్మించేవాళ్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అని చైతన్యం స్పష్టం చేశారు.







# శంఖారావంతో నూతన శకానికి నాంది

## - పాతపట్నం టీడీపీ ఇన్‌ఛార్జి కలమట వెంకటరమణ



పాతపట్నం: టీడీపీ యువనేత నారా లోకేష్ శంఖారావం కార్యక్రమం రాష్ట్రంలో నూతన శకానికి నాంది అని శ్రీకాకుళం జిల్లా పాతపట్నం టీడీపీ ఇన్‌చార్జి కలమట వెంకటరమణ అన్నారు. పాతపట్నంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అయిదుకోట్ల ప్రజల కష్టాలు తీర్చడానికి వచ్చిన యువనేతకు టీడీపీ-జనసేన కేడర్‌అండగా నిలుస్తున్నాయన్నారు. మననాయకుడు చంద్రబాబు విజనరీ నాయకుడు, జగన్మోహన్‌రెడ్డి ప్రిజనరీ. అన్నిరంగాలను సర్వనాశనంచేసి, రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేశాడు జగన్. జగన్‌కు మళ్లీ ఎందుకు ఓటువేయాలి? నిత్యావసర వస్తువుల ధరలు పెంచినందుకా? కరెంటు చార్జీలు 9 సార్లు పెంచినందుకా? ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించినందుకా? రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చినందుకు జగన్‌కు ఓటు వేయాలా? పాతపట్నం ప్రజలకు వ్యవసాయమే ఆధారం, గత అయిదేళ్లుగా అన్నదాతలను జగన్ సంక్షోభంలో ముంచారు. అరాచకాలను ప్రశ్నిస్తే టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. గత అయిదేళ్లుగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నియోజకవర్గంలో పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాం. హీరమండలం జడ్‌పిటిసి ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే కొడుకును చిత్తుచిత్తుగా ఓడించి,టిడిపిని గెలిపించాం. రమణా నేనున్నానని చంద్రబాబు భరోసా ఇవ్వడంతో ధైర్యంగా ముందుకు సాగాం.బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపాం. గత 40ఏళ్లుగా మా కుటుంబాన్ని ఆదరిస్తున్న కార్యకర్తలకు శిరసు వంచి పాదాభివందనలు.జగన్ జైలుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు, భవిష్యత్ సిఎం చంద్రబాబే. రాష్ట్ర భవిష్యత్తు బాగుంటాలంటే టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావాలి, ఇందుకోసం ఇరు పార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి. 2014-19 నడుమ నియోజకవర్గంలో పేదలకు 10వేల ఇళ్లు కట్టించాం, 640కోట్లతో కర కట్టల పనులుచేపట్టాం. లోకేష్ పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు సిసి రోడ్లు, పంచాయితీ భవనాలు నిర్మించుకున్నాం. వంశధార నిర్వాసితులను జగన్ ప్రభుత్వం అన్నివిధాలా మోసగించింది. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తామని చెప్పి గాలికొదిలేశారు. పాతపట్నంలో పాలిటెక్నిక్ కాలేజి మంజూరుచేయాలి, మహిళల కోసం జూనియర్ కళాశాల మంజూరు చేయాలి.

నిరుద్యోగ యువత కోసం పాతపట్నం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి.పాతపట్నం నియోజకవర్గ కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటుచేయాలి. వంశధార కరకట్టలు పూర్తిచేయాలి. పాతపట్నం హాస్పటల్‌ను నూరు పడకల ఆసుపత్రిగా మార్చి వైద్యసౌకర్యాలు మెరుగుపర్చాలి. మా ఎమ్మెల్యే ఒక వలసపక్షి, ఆమె ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ప్రజలకు ముఖం చూపే టైమ్ కూడా ఆమెకు లేదు. ఆమె వైఖరితో విసిగిపోయిన వైసీపీ వారు టిడిపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. నియోజకవర్గంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ చేస్తున్నారు. పాతపట్నంలో రెండుస్థలాలను కబ్జాచేశారు. బినామీ పేర్లతో ఎమ్మెల్యేనే కాంట్రాక్టులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి నిల్... అవినీతి ఫుల్‌గా ఉంది. నియోజకవర్గ ప్రజలంతా ఆమెను ఇంటికి పంపడానికి ఎదురుచూస్తున్నారని వెంకటరమణ స్పష్టం చేశారు.

# యువనేతకు పాతపట్నం ప్రజల విన్నపాలు

పాతపట్నం: శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు పాతపట్నం వచ్చిన యువనేత లోకేష్‌కు వివిధవర్గాల ప్రజలు వినతిపత్రాలు సమర్పించి తమ కష్టాలు చెప్పుకున్నారు. నిరుద్యోగ యువకులు సమస్యలు విన్నవిస్తూ 5ఏళ్లుగా పట్టించుకోని జగన్ సర్కారు ఇప్పుడు డీఎస్సీ అంటూ మోసగిస్తోందన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక జిల్లాలవారీగా ఖాళీగా ఉన్న పోస్టులు ప్రకటించి భర్తీచేయాలని కోరారు. ఆర్జీయూకేటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సమస్యలను విన్నవిస్తూ తమకు మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయాలని విన్నవించారు. ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతినిధులు సమస్యలు చెబుతూ సీపీఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేసి, పెన్షన్, గ్రాట్యుటీ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అందరి సమస్యలను సావధానంగా విన్న యువనేత లోకేష్... మరో రెండునెలల్లో రాబోయే ప్రజాప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలుస్తుందని, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషిచేస్తుందని చెప్పారు.







# దోపిడీ తప్ప అభివృద్ధి శూన్యం

## పాలకొండ టీడీపీ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ

పాలకొండ: గత ఐదేళ్లుగా పాలకొండ నియోజకవర్గంలో దోపిడీ తప్ప అభివృద్ధి మచ్చుకైనా లేదని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ అన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో జయకృష్ణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పాలకొండ నియోజకవర్గం రెండు కుటుంబాల కారణంగా వెనుకబడిందని విమర్శించారు. ఒకరు పాలవలస విక్రాంత్ బాబు, రెండో వారు ఎమ్మెల్యే కళావతి.వీరు అభివృద్ధి అనే విషయమే మర్చిపోయారు. ఈరోజు ఎక్కడ చూసినా భూ కబ్జాలు,ఇసుక మాఫియాలే. దొంగలిద్దరూ ఊళ్ల ను పంచుకుంటున్నారు. నాగావళి నది, వంశ ధార నదుల నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆధ్వర్యం లో పెద్దఎత్తున ఇసుక దోపిడీ జరుగుతోంది. పాలకొండలో కోట్లు విలువచేసే స్థలాలను కూడా ఎమ్మెల్సీ విక్రాంత్ కబ్జా చేస్తున్నారు. ఎమ్మెల్యే కళావతి స్వగ్రామంలో 33ఎకరాల చెరువును కబ్జా చేశారు. దోచుకోవడంతప్ప వారిద్దరూ పాలకొండ నియోజకవర్గానికి చేసిందేమీ లేదు.గతంలో చంద్రబాబునాయుడు పాలకొండ నియోజకవర్గానికి కోట్లాది రూపాయల కేటాయించి అభివృద్ధి చేశారు. అప్పటి మంత్రి నారా లోకేష్ సీతంపేటలో స్టేడియం నిర్మాణానికి రూ.8కోట్లు మంజూరు చేశారు. 2024లో పాలకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేయడానికి టీడీపీ-జనసేన కార్యకర్తలు సిద్ధం. నాలుగేళ్లుగా దోపిడీ తప్ప అభివృద్ధిని గాలికొదిలేసిన స్థానిక ఎమ్మెల్యే కళావతిని నియోజకవర్గ ప్రజలు సాగనంపాలి. ఐటిడిపిల్లో నూటికి నూరుశాతం గిరిజనులకు ఉద్యోగాలిచ్చేందుకు ఎన్టీఆర్ జిఓ నెం.3 తెస్తే, జగన్ ప్రభుత్వం ఆ జిఓ అమలుచేయడం లేదు. ఈరోజు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే డోలీలపై ఆధారపడాల్సి వస్తోంది. మనం అధికారంలోకి వచ్చాక పాలకొండ ఏరియా ఆసుపత్రిని 500 పడకల ఆసుపత్రిగా మార్చాలని లోకేష్ ను కోరుతున్నా. వీరఘట్టం మండలంలో డిగ్రీకాలేజి ఏర్పాటుచేయాలి. తోటపల్లి ఎడమకాల్వ సగంలో ఆగిపోయింది, దీనిని పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలి. జగత్‌పల్లి రిసార్ట్స్‌ను పూర్తిచేసి స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలి. కొత్తూరు-భామిని రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. వీరఘట్టం మండలంలో రోడ్లు పూర్తిచేయాలి. మనం అధికారంలోకి వచ్చాక పాలకొండ నియోజకవర్గంలో పెండింగ్ పనులన్నీ పూర్తిచేయాలని జయకృష్ణ కోరారు.



## గిరిజన ప్రాంతాల అభివృద్ధి పట్టని ప్రభుత్వం

*- పాలకొండ శంఖారావం సభలో కిడారి శ్రావణ్‌కుమార్*



వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల అభివృదికి కనీస చర్యలు కూడా చేపట్టలేదని అరకు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళ వారం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో జరిగిన శంఖారావం సభలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జగన్ అధికారంలో వచ్చాక రాష్ట్రాన్ని స్కాముల ఆంధ్రప్రదేశ్ గా మార్చేశారని విమర్శించారు. అరాచక ప్రభుత్వాన్ని పారదోలేందుకే లోకేషన్న శంఖారావం కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2019లో వైసీపీ దుర్మార్గపు ప్రభుత్వం వచ్చాక గిరిజన ప్రాంతం 30ఏళ్లు వెనక్కిపోయింది. అరకు పార్లమెంటు పరిధిలోని 7నియోజకవర్గాల ప్రజలు టీడీపీ-జనసేన వెనుక నడిచేందుకు సిద్ధంగా ఉన్నారు. దేశంలో కార్యకర్తల కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం మాత్రమే. కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి నిధి ప్రవేశపెట్టారు యువనేత లోకేష్. మా నాన్న నక్సలైట్ల కాల్పుల్లో చనిపోతే నన్ను ఎమ్మెల్యేని, మంత్రిని చేసింది తెలుగుదేశం పార్టీ. పాలకొండ నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరాల్సిన అవసరం ఉందని శ్రావణ్‌కుమార్ అన్నారు.

## అభివృద్ధి కావాలంటే టీడీపీ-జనసేన రావాలి

*- పాలకొండ జనసేన సమన్వయకర్త నిమ్మల ఇబ్రహం*

పాటకొంద: రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటపట్టాలంటే టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలని పాలకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నిమ్మల ఇబ్రహం అన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఇబ్రహం మాట్లాడుతూ ఈ సభ చూసి వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. అయిదేళ్లుగా ఎమ్మెల్యే కళావతి నియోజకవర్గానికి చేసిందేమీ లేదు. పాలకొండ నియోజకవర్గంలో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజిలు లేవు, మన ప్రభు త్వం వచ్చాకవాటిని నియోజకవర్గంలో ఏర్పాటుచేయాలి.సీతంపేట మం డలంలో గిరిజనుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించదానికి టిడిపి-జనసేన ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. గిరిజన ఎమ్మెల్యే అయి ఉండి గిరి జనుల సమస్యల పరిష్కారాన్ని గాలికొదిలేశారు కళావతి. పాలకొండ నియోజకవర్గంలో అభివృద్ధి తక్కువ, దోపిడీ ఎక్కువ. నియోజకవర్గంలో పెండింగ్ పనులన్నీ పూర్తికావాలంటే టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలి. వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలనే ఉద్దేశంతో అధినేతలు నిర్ణయం తీసుకున్నారు, వారి అభీష్టం మేరకు 175కి 175 సీట్లు గెలిపించాలి. మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే టిడిపి-జనసేన ప్రజాప్రభుత్వం రావాలని ఇబ్రహం అన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**కురుపాం శంఖారావం సభలో తోయక జగదీశ్వరి**

కురపాం: రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కురుపాం నియోజకవర్గ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి అన్నారు.కురుపాంలో మంగళ వారం జరిగిన శంఖారావం సభలో జగదీశ్వరి మాట్లాడుతూ లోకేష్‌కు కష్టాలు చెప్పుకునేందుకు యువత, మహిళలు ఈసభకు భారీగా తరలివచ్చారన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా పుష్పశ్రీవాణికి రెండుసార్లు అవకాశమిస్తే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదు. వైసిపి నాయకులు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. మరోమారు మోసకారులకు అవకాశమీయవద్దు.



రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలోని అన్నివర్గాలు బాగుండాలంటే చంద్రబాబు- పవన్ కళ్యాణ్ నాయకత్వం అవసరం. ఈసారి వైసిపికి ఓటువేస్తే శ్రీలంక కంటే దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో ఏర్పడతాయి. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తు మాత్రమే మీకు కన్పించాలి. రాష్ట్రంలో 23వేల టీచర్ పోస్టులు ఖాళీ ఉంటే ఎన్నికలకు ముందు మోసగించేందుకు 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. అయిదేళ్ల పట్టించుకోకుండా ఇప్పుడు డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం ఎన్నికల లబ్ధి కోసమే. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకావాలంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలని జగదీశ్వరి పిలుపు ఇచ్చారు.

## దుష్టపాలన అంతానికి నడుం బిగించాలి

**- కురుపాం శంఖారావం సభలో కద్రక మల్లేష్**

కురుపాం: రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో సాగుతున్న దుష్టపాలనను అంతం చేసేందుకు ప్రజలందరూ కలిసిరావాలని కురుపాం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కద్రక మల్లేష్ అన్నారు. కురుపాంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో మల్లేష్ మట్లాడుతూ యువగళంతో ప్రజల మనసుల్లో చెరగని ముద్రవేసిన యువనేత లోకేష్, జగన్ అరాచకపాలనపై శంఖారావం పూరించారన్నారు.

దుష్టపాలనను అంతమొందించేందుకు ప్రజలంతా నడుం బిగించాలి. 2024లో టిడిపి-జనసేన ప్రజాప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ముఖ్యమంత్రి నొక్కే బటన్ కూడా ఇటీవల పనిచేయడం లేదు. అన్నివర్గాల ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటు బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి పంపాలి. కురుపాం నియోజకవర్గంలో పదవ నకిలీరత్నం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఒక మట్టిగడ్డ. నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌లను గాలికి వదిలేశారు. కురుపాం నియోజకవర్గానికి ఏం చేశారని సిద్ధమంటున్నారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి. దమ్ముంటే ప్రజల్లో బహిరంగచర్చకు రావాలి. రానున్న ఎన్నికల్లో మిమ్మల్ని కోటనుంచి తరిమేయడం ఖాయం. వైసిపి ప్రభుత్వాన్ని ఫుట్‌బాల్ లా తన్నేందుకు రాష్ట్రంలో యువత సిద్ధంగా ఉన్నారు. అరాచకపాలనను అంతమొందించేందుకు ప్రజలంతా సిద్ధంకావాలి. కురుపాంలో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుందామని మల్లేష్ పిలుపు ఇచ్చారు.

# వైసీపీ పాలనలో భ్రష్టు పట్టిన క్రీడా రంగం

- యువత ఓట్ల కోసమే ఆడుదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి డ్రామాలు
- ఆడుదాం ఆంధ్రా కాదు.. జగన్ చేతుల్లోంచి నుంచి ఆంధ్రని కాపాడుదాం
- మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు ధ్వజం

అమరావతి: యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసి యువత జీవితాలతో ఆడుకుంటున్న సీఎం జగన్‌రెడ్డి ఎన్నికల ముందు యువత ఓట్ల కోసం'ఆడుదాం ఆంధ్ర' పేరుతో డ్రామాలాడుతున్నారని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేవు, కొత్తగా పరిశ్రమలు పెట్టుబడులు రాలేదని ఒక ప్రకటనలో మంతెన ధ్వజమెత్తారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పన లేనందున నిరుద్యోగ యువత ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అందుకే కంటి తుడుపు చర్యగా 'ఆడుదాం ఆంధ్ర'కు శ్రీకారం చుట్టింది. తప్పుడు రిజిస్ట్రేషన్లతో క్రీడలు నిర్వహించినట్లు, విజేతల్ని ప్రకటించినట్లు కాగితాలపై చూపారు తప్ప, వాస్తవంగా చాలా చోట్ల అసలు క్రీడలే నిర్వహించలేదు. క్రీడలు నిర్వహించిన చోట క్రీడాకారులకు కనీసం తాగునీరు,భోజన సదుపాయాలు కూడా కల్పించలేదు, మరి రూ.120కోట్లు ఏం చేశారు? నాణ్యత లేని కిట్లు సరఫరాచేసి వాటిలోనూ బొక్కేశారు. టీడీపీ ప్రభుత్వం 5ఏళ్లలో క్రీడారంగా నికి రూ.1139 కోట్లు ఖర్చుచేస్తే... వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో కేవలం రూ.814 కోట్లే ఖర్చు చేసింది. 2022-23లో కేవలం రూ.75కోట్లు కేటా యించారు, కానీ అందులో రూ.58కోట్లు జీత భత్యాలకే ఖర్చు చేశారు. క్రీడా సంఘాలకు ఇవ్వాల్సిన గ్రాంట్లు, ఒలంపిక్స్ అసోషియేషన్‌కి ఇవ్వా ల్సిన బకాయిల గురించి పట్టించుకోవటం లేదు. ఐదేళ్లుగా క్రీడా రంగాన్ని భ్రష్టు పట్టించారు. పేద క్రీడాకారులకు ఉచితంగా అందుబాటులో ఉండే ప్రభుత్వ స్టేడియాలను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు వ్యక్తులకు లీజుకు కట్టబెట్టారు. శిక్షణ కోసం వచ్చేవారి నుంచి రూ.50 నుంచి రూ.1000వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో పేద క్రీడాకారులు స్టేడియాలకు రావటమే మానేశారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2023 లో అత్యధిక పతకాలు సాధించిన మొదటి 10రాష్ట్రాల్లో అసలు ఏపీకి చోటే దక్కలేదు. చిన్న రాష్ట్రం మణిపూర్ సైతం 10వ స్థానం సాధిస్తే ఏపీ మాత్రం 13వ స్థానానికి పరిమితమైంది. టీడీపీ హయాంలో గ్రామ స్థాయిలో క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు మండల, నియోజకవర్గ కేంద్రాల్లో రూ. 50 లక్షల నుంచి కోటి వరకు కేటాయించి క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటు చేస్తే జగన్‌రెడ్డి వాటిని నిర్వీర్యంచేశారు. దాదాపు 20, 010 ప్రభుత్వ పాఠశాలల్లో ఆట స్థలాలు లేవు, వందలాది పాఠశాలల్లో పీఈటీ మాస్టార్లు లేరు. కొత్తగా ఒక్కరినీ కూడా నియమించలేదు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడిన క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహంలేదు.ఫుట్‌బాల్‌కి, వాలీబాల్‌కి తేడాతెలియని రోజాకు క్రీడాశాఖ కట్టబెట్టారు, ఏసీఏ(ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్)అధ్యక్షునిగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితునిగా ఉన్న వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు శరత్ చంద్రారెడ్డిని నియమించారు. 2019లో ఏసీఏకి రూ.120కోట్ల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉండేవి, విజయసాయిరెడ్డి, ఆయన బందుగణం ఏసీఏను చేతుల్లోకి అ బ్యాంక్ ఖాతాలో కేవలం రూ.20 కోట్లే మిగిలాయి. ఇతర బ్యాంకులకు ఎఫ్‌డీలు మార్చితద్వారా తమ వ్యాపారాలకు రుణాలు పొందేందుకు మార్గం సుగమం చేసుకున్నారు. శాప్‌ని అవినీతికి నిలయంగా మార్చారు,టెండర్లలో ఎండీ అవినీతికి పాల్పడ్డారని శాప్ డైరక్టర్లే బహిరంగంగా ఆరోపించారు. లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుని అర్హత లేనివారికి స్పోర్ట్స్ కోటాలో గ్రూప్ వన్ ఉద్యోగాలకు సర్టిఫికెట్లు ఇచ్చారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో జూనియర్ హాకీ క్రీడాకారిణి దళిత యువతి స్నేహలత అత్యాచారానికి గురైతే నిందితులపై చర్యలుశూన్యమని మంతెన మండిపడ్డారు.

### టీడీపీ హయాంలో

టీడీపీ ప్రభుత్వం, శాప్, ఒలింపిక్, క్రీడా సంఘాలు కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి బాటలువేశాయి. చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా,నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులను తయారుచేసి,రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ తీర్చిదిద్దేందుకు కృషి చేశారు. మంగళగిరిలో 24 ఎకరాల్లో 34,000 సీటింగ్ సామర్థ్యంతో అంతర్జాతీయ స్టేడియం నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో 2002లో హైదరాబాద్, విశాఖపట్నం కేంద్రంగా జాతీయ క్రీడలు,2003లో ఆఫ్రో ఆసియా క్రీడలకు ఆతిథ్యమిచ్చిన ఘనమైన చరిత్ర ఆంధ్రప్రదేశ్‌కి ఉంది. చంద్రబాబు నాయుడు ఉప్పల్, గచ్చిబౌలి, సరూర్ నగర్ క్రికెట్ స్టేడియాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. చంద్రబాబు నాయుడు ఎల్బీ స్టేడియంలో టెన్నిస్ కోర్టు నిర్మాణం చేపట్టి టెన్నిస్ క్రీడకు ప్రోత్సాహం అందించా రు. చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహంతో కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీచంద్, కోనేరు హంపి,పీవీ సింధు వంటివారు తమ ప్రతిభతో ఆంధ్రప్రదేశ్ పేరును విశ్వవ్యాప్తం చేశారు. చంద్రబాబునాయుడు పుల్లెల గోపిచంద్ అకాడమికి హైదారాబాద్ (2003)లో 5ఎకరాలు, అమరావతి 2017లో 12ఎకరాలు కేటా యించారు. కానీ నేడు జగన్‌రెడ్డి క్రీడారంగాన్ని నిర్వీ ర్యంచేసి కేవలం ఓట్లకోసం ఆడుదాం ఆంధ్ర పేరుతో ఆడుతున్న డ్రామాను యువత గమనిస్తున్నారు. అందు కే జగన్‌రెడ్డి చేతుల్లోనుంచి ఆంధ్రని కాపాడుదాం అం టూ నినదిస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పేందేందుకు యువత అంతా సిద్దంగా ఉన్నారని మంతెన స్పష్టం చేశారు.

## రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం: శత్రుచర్ల

కురపాం: జగన్ ప్రభుత్వ అరాచక, అసమర్థ పాలనపై ప్రజలు, టీడీపీ కార్యకర్తలను చైతన్యవంతం చేసేందుకే యువనేత లోకేష్ శంఖారావం పూరించారని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అన్నారు.

ఉమ్మడి విజయనగరం జిల్లా కురుపాంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత దుష్టపాలన పోయి చంద్రబాబు నేతృత్వంలో 2 నెలల్లో ప్రజాప్రభుత్వం రాబోతోందన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా చంద్రబాబు తరపున ఆదుకోవడానికి తామున్నామన్నారు.

# మంత్రి జోగికి అనుకూలంగా పోలీసుల బదిలీలు

- వారికి వేరే ప్రాంతాలకు మార్చాలి
- పలు నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు
- సరిచేయాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు లేఖ

అమరావతి: రానున్న ఎన్నికల్లో అనుకూలంగా పనిచేస్తారనే ఉద్దేశంతో కొందరు పోలీసు అధికారుల ను మంత్రులు, వైసీపీ నాయకులు తమకు కావాల్సిన ప్రాంతాలకు బదిలీ చేయించుకున్నారని, వారిని అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు పంపించాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ)కి టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా లో ఇప్పటికీ అనేక తప్పులు ఉన్నాయని, వాటిని సరి చేయాలని కోరారు. ఈమేరకు సీఈఓ కి మంగళవారం

అశోక్‌బాబు నాలుగు లేఖలు రాశారు. కృష్ణాజిల్లా పెడన అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పెనమలూరు నియోజకవర్గానికి బదిలీ చేసిన ముగ్గురు పోలీసు అధి కారులను వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని కోరారు. ప్రస్తుతం వుయ్యూరు సీఐగా ఉన్న మహబూబ్ బాషా, పెనమలూరు ఎస్ఐ-వీ శేషకుమార్, ఉయ్యూరు అర్బ న్ ఎస్ఐ- ఏ గణేష్‌కుమార్‌లను రాష్ట్ర హౌసింగ్ మంత్రి జోగి రమేష్ పెడన నియోజకవర్గం నుంచి పెనమలూ రుకు బదిలీ చేయించారు. జోగి రమేష్ ప్రస్తుతం పెడన నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుండగా, రాబోయే ఎన్నికల్లో పెనమలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీచేయనున్నారు. దీంతో ఇప్పుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పెడనలో తనకు సన్ని హితంగా ఉండి, అనుకూలంగా పని చేసిన పోలీసు అధికారులను త్వరలో తాను పోటీ చేయబోయే పెనమలూరు నియోజకవర్గానికి బదిలీ చేయించుకు న్నారు. వీరిని పెనమలూరుకు బదిలీ చేయించడంలో ఎన్నికల కుట్ర దాగి ఉంది. ఎన్నికల సమయంలో వీరు చట్ట ప్రకారం పనిచేస్తారన్న నమ్మకం లేదు. పెనమ లూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ బోడే ప్రసాద్ సైతంపై పోలీసు అధికారులు పక్షపాతంతో వ్యవహిస్తారని పలుసార్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలోపై ముగ్గురు పోలీసు అధి కారులను వేరే ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేయించాలని



అశోక్‌బాబు కోరారు. అదే విధంగా ఆరు నెలల క్రితం తూర్పుగోదావరి జిల్లా రంగంపేట పోలీసుస్టేషన్ ఎస్ఐ గా నియమితులైన పీ విజయకుమార్ అధికార పార్టీకి తొత్తుగా పనిచేస్తున్నారు. ఈయన వైకాపా పార్టీ నాయ కుల పుట్టినరోజు వేడుకలకు, వివిధ ప్రారంభోత్సం కార్యక్రమాల్లో పాల్గొంటూవారితో వైకాపా వారితో ఎం తో సన్నిహితంగా మెలుగుతున్నాడు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టివేధిస్తున్నాడు. వైకాపా జెడ్‌పీటీసీ పీ రాంబాబు ఎన్ని అక్రమాలకు పాల్పడినా అతనిపై మాత్రం ఎటువంటిచర్యలు తీసుకోలేదు. వాడ పల్లి నాగమణిపై చేసిన అట్రాసిటీపై సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎండిపోతున్న పంటలకు సాగు నీరు ఇవ్వాలని నిరసన తెలిపితే తెదేపా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై, ఇతర నాయకులపై సైతం కేసులు నమోదు చేశాడు. జనసేన కార్యకర్తలపై అకార ణంగా కేసులు నమోదు చేస్తున్నాడు. రాబోవు సాధార ణ ఎన్నికల నేపధ్యంలో పక్షపాతంగా వ్యవహరిస్తున్న ఎస్ఐ విజయకుమార్‌ను బదిలీ చేయాలని అశోక్‌బాబు కోరారు.

అదే విధంగా తణుకు, వినుకొండ, నర్సరావుపేట, అనంతపూర్, నంద్యాల, రాయదుర్గం, పుంగనూరు, పూతలపట్టు, విజయవాడ తూర్పు, విజయవాడ సెంట్ర ల్, ప్రొద్దుటూరు, తాడికొండ, పొన్నూరు, ఒంగోలు, కుప్పం నియోజకవర్గాల్లోని అనేక మండలాల్లో ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలను సరిచేయా లని సీఈఓని అశోక్‌బాబు కోరారు.

# ఉద్యోగుల, ఇతర బకాయిలపై తక్షణమే శ్వేతపత్రం

## జగన్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు డిమాండ్

- ఆర్థికమంత్రి లేకుండా ఉద్యోగసంఘాలతో చర్చలా?
- ఆర్థికపరమైన విషయాలు ఎలా కొలిక్కి వస్తాయో సంఘాల నేతలే చెప్పాలి
- నెలనెలా అప్పులు తెస్తేనే జీతాలకు దిక్కు
- మార్చి చివరికి రూ.5,500 కోట్లు జగన్‌రెడ్డి ప్రభుత్వం చెల్లిస్తుందా
- మంత్రి బొత్స మాటలు ఉద్యోగ సంఘాలు ఎలా నమ్ముతున్నాయి?

అమరావతి: ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ల పరిష్కా రానికి సంబంధించి ఉద్యోగసంఘాలు, ప్రభుత్వం నియ మించిన కేబినెట్ సబ్‌కమిటీ మధ్య జరిగిన చర్చలు చరి గిన తీరుపై నిజంగా ఇరువైపుల వారు సిగ్గుపడాలని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు విమర్శించారు. సబ్ కమిటీలో సభ్యుడిగా ఉన్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అసలు చర్చలకే రాలేదని, మరో సభ్యు డైన మంత్రి ఆదిమూలపు సురేశ్ స్కైప్ ద్వారా 5నిమి షాలు మాట్లాడి తప్పుకున్నారని, కేవలం మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, చీఫ్ సెక్రటరీ, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్య నారా యణ మాత్రమే చర్చల్లో పాల్గొని మమ అనిపించారని తప్పుబట్టారు. ఉద్యోగులు, ఇతర వర్గాలకు జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతమేర బకాయిలు పెట్టిందో తక్షణమే శ్వేత పత్రం విడుదలచేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం అశోక్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో 1వ తేదీన జీతాలు ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన డిమాండ్‌గా మారిందన్నారు. ఎరి యర్స్, ఇతర బకాయిల చెల్లింపు కంటే జీతాలు ఒకటో తేదీన రావాలనే ఎక్కువశాతం ఉద్యోగులు కోరుకుంటు న్నారు. దీనిపై ప్రభుత్వం కచ్చితంగా ఉద్యోగులకు సమా ధానం చెప్పి తీరాల్సిందే. ప్రభుత్వం వైపు నుంచి ఇవ్వా ల్సిన సొమ్మును ఫలానా సందర్భంలో, ఫలానా తేదీనాటికి ఇస్తామని ప్రభుత్వం చెప్పలేకపోవడం నిజంగా సిగ్గు చేటు. సోమవారం జరిగిన చర్చల్లో ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ చెప్పిన లెక్కలపై ఉద్యోగులే అవాక్క య్యారు. జీ.పీ.ఎఫ్ అమౌంట్, డీఏ, డీఏలు, సీపీఎస్‌కు ప్రభుత్వం ఇవ్వాల్సిన కాంట్రిబ్యూషన్, పీఆర్సీ ఎరియర్స్, డీఏ ఎరియర్స్ వంటి వన్నీ కలిపితే ఈ ప్రభుత్వం ఉద్యో గులకు రూ.21 వేల కోట్లు చెల్లించాలి. అసలు అంత మొత్తం మార్చి 31నాటికి ఈ ప్రభుత్వం ఇస్తుందా? మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం కొన్నింటిని తమ ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఆ కొన్నింట్లో జీపీఎఫ్ కు సంబంధించిన రూ.800 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగులకు



రావాల్సిన ఇన్సూరెన్స్ బకాయిలు రూ.300కోట్లు, ఉద్యో గుల టీఏ, డీఏలు, పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవుల బకాయిలు రూ.500కోట్లు, మెడికల్ బిల్లులు ఉన్నాయి. అవన్నీ కలిపినా కూడా రూ.5,500కోట్ల వర కు ఉన్నాయి. అసలు ఈ ప్రభుత్వం ముఖం చూసి ఎవ రైనా సరే ఒక్కనెలలో రూ.5,500కోట్లు ఇస్తారా? డబ్బు లు ఎక్కడినుంచి వస్తాయి..ఎలా వస్తాయో తెలియకుండా మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని బొత్స చెప్పడం ఏమిటి? అలానే డీఏ ఎరియర్స్ 7 వాయిదాల్లో చెల్లిస్తా మని గతంలో చెప్పారు. ఇంతవరకు ఇవ్వలేదు. అలాంట ప్పుడు ఈ ప్రభుత్వాన్ని నమ్మడం ఎలా? ఉద్యోగులకు, ఇతర వర్గాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి తక్షణమే పూర్తి సమాచారంతో శ్వేతపత్రం ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వం ఉద్యోగులకు ఎంత బకాయి పెట్టిందో తెలుస్తుందని అశోక్‌బాబు అన్నారు.

### రాబోయే ప్రభుత్వం చెల్లిస్తుందనే గ్యారెంటీ లేదు

జగన్ సర్కార్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.21వేల కోట్లు వచ్చే ప్రభుత్వం చెల్లిస్తుందా అంటే.. గ్యారెంటీ లేదు. గతంలో టీడీపీ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన బకాయిలపై జగన్‌రెడ్డి మాట్లాడుతూ, ఆ ప్రభుత్వం చెల్లిం చాల్సిందివాళ్లే చెల్లించుకోవాలి..మాకేం సంబంధం లేదు అన్నాడు. మరిప్పుడు జగన్‌రెడ్డి సర్కార్ ఉద్యోగులకు బకాయిపెట్టిన సొమ్ముని వచ్చే ప్రభుత్వం మాత్రం ఎలా చెల్లిస్తుంది? ఉద్యోగుల బకాయిలే కాదు.. కాంట్రాక్టర్లు, ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల బకాయిలు సహా అన్ని బకాయిలు చెల్లించాకే జగన్‌రెడ్డి మాట్లాడాలి. ఉద్యోగుల డీఏ ఎరి యర్స్ అనేవి కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభు త్వాలు చెల్లిస్తున్నాయి. జగన్‌రెడ్డి ప్రభుత్వం కొత్తగా ఇవ్వడంలేదు. సీపీఎస్ కింద ఉద్యోగుల సొమ్ము 10 శాతం చెల్లిస్తే, ప్రభుత్వం తరుపున 10శాతం చెల్లించా ల్సిన సొమ్ము రూ.2,200కోట్లు ఉంది.ఆ మొత్తం వెంటనే ఉద్యోగుల అకౌంట్లలో పడకపోతే వారి భవిష్యత్ ఏంటి? ఇన్ని బాకీలు..ఇంత పెద్ద మొత్తం బకాయిలు చెల్లించకుండా జగన్ సర్కార్ తప్పించుకొని వెళ్లిపోతే తరువాత వచ్చే ప్రభుత్వాలు ఎందుకు చెల్లిస్తాయి? ఏ నెలకు ఆ నెల రూ.4వేల కోట్లు అప్పులు తెచ్చి జీతాలు ఇస్తున్న జగన్ రెడ్డి సర్కార్ వచ్చే నెలాఖరునాటికి రూ.5,500 కోట్లు చెల్లిస్తుందని చెబితే ఉద్యోగ సంఘాలు ఎలా నమ్ముతున్నాయని అశోక్‌బాబు ప్రశ్నించారు.

### ఉద్యోగ సంఘాల నేతలు ఆలోచించుకోవాలి

ఉద్యోగ సంఘాలతో చర్చల్లో మంత్రి బొత్స సత్యనారాయణ ఒక మాటన్నారు. పీకమీద కత్తిపెడితే పనులు కావు అని. అలా ప్రభుత్వానికి పీకపై కత్తిపెట్టి ఏదైనా ఒక పీఆర్సీ నియామకమో, ఐఆర్ చెల్లింపులో సాధించుకుంటే మంచిది. ఉద్యోగ సంఘనేతలకు ఒక విన్నపం. ప్రభుత్వం చెప్పే దానిలో నిజాయితీ ఎంత ఉందో ఆలోచించాలి. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న ప్రభుత్వం వచ్చే నెలాఖరు నాటికి రూ.5,500కోట్లు ఇస్తుందని చెబితే నమ్మడం ఎంతవరకు సబబో ఆలోచించుకోవాలి. సీపీఎస్ రద్దు చేస్తామన్న హామీని నమ్మి మునిగిపోయినట్టే, ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వాన్ని నమ్మి ఉద్యోగులు మోసపోవాలా అని ప్రశ్నిస్తున్నాం. ఈ ప్రభుత్వం పోతే...తర్వాత వచ్చే ప్రభుత్వం ఏ చేస్తుంది అనేది అసందర్భమే. ఉద్యోగసంఘాలు ప్రభుత్వంతో పోరాడే విధానం అయితే ఇదికాదు. ఏపీ జేఏసీ ఛైర్మన్ బండి శ్రీనివాస్ ఫిబ్రవరి 29న రిటైర్ అవుతున్నారు. 16 రోజుల్లో రిటైరయ్యే వ్యక్తి చేసే ఉద్యమంలో ఎంత మాత్రం నిజాయితీ ఉంటుంది. అలాంటి వ్యక్తిని నమ్మి ఉద్యోగులు ఆయన వెంట నడవాలా? 16రోజుల్లో రిటైరయ్యే వ్యక్తి రూ.21వేల కోట్ల డిమాండ్లను సాధిస్తామని చెప్పడం ఎలాంటి వైఖరో ఉద్యోగులే ఆలోచించుకోవాలి. బండి శ్రీనివాస్‌కు.. బొత్స సత్యనారాయణకు వచ్చిన ఇబ్బందేమీ లేదు. సాధారణ ఉద్యోగులు, వారి కటుంబసభ్యుల పరిస్థితే దారుణంగా ఉంటుంది. ఇలాంటి కల్లబొల్లి మాటలతో ఉద్యోగ సంఘాల నేతలు వ్యవహారించడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని అశోక్‌బాబు అన్నారు.

### ఎంతవరకు పరిగణనలోకి తీసుకోగలం?

ఆర్థిక అరాచకానికి పాల్పడుతున్న ప్రభుత్వం తరు పున ఏర్పాటైన సబ్ కమిటీ ఉద్యోగ సంఘాల నేతలతో జరిపిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. ఆర్థికశాఖ మంత్రి లేకుండా ఉద్యోగుల ఆర్థిక పరమైన అంశాలపై మిగతావారు చెప్పే మాటలు ఎంతవరకు పరిగణనలోకి తీసుకోగలం. సజ్జల గానీ, ఇతరులు గానీ ఎవరూ ఉద్యోగుల పక్షాన మాట్లాడలేదు. బొత్స సత్యనారాయణ చివరిగా మరలా కూర్చొని మాట్లాడుకుందామంటూ దాటవేశారు. డబ్బుకు సంబంధించిన వ్యవహారాలపై ఏం మాట్లాడతారు? తాము చేపట్టే ఉద్యమాల్ని ఉద్యోగ సం ఘం నేతలు ఒక ప్రహసనంగా మారుస్తారనే ఆందోళన ఉద్యోగుల్లో కూడా ఉంది. గతంలో పీఆర్సీ అప్పుడు ప్రభుత్వం ఒక నోట్ ఇచ్చింది. అలానే ఇప్పుడు ఉద్యో గుల డిమాండ్లపై కూడా ప్రభుత్వం కచ్చితంగా శ్వేత పత్రం విడుదల చేయాల్సిందే. ఉద్యోగ సంఘాల నాయ కులు కూడా తమ మాటలు..చేతల ద్వారా వారి నిజాయితీని నిరూపించుకోవాలి. చాయ్, బిస్కట్ల చర్చలాగా ఏదో మాట్లాడాం అనడం సరైన పద్ధతి కాదు. నిరర్థకమైన ప్రయోగాలతో ఉద్యోగులికి నష్టం కలిగించ వద్దని అశోక్ బాబు హితవు పలికారు.

# రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చిన జగన్‌రెడ్డి

- మొన్న అమరావతి, నిన్న వైజాగ్, నేడు హైదరాబాద్, మరి రేపు?
- టీడీపీ నాయకుడు

**బీటెక్ రవి ధ్వజం**



అమరావతి: ఎన్నికల ముందు అమరావతే రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చాక దోచుకునేందుకు వైజాగ్ రాజధాని అని మాట మార్చి ఇప్పుడు తీరా ఓడిపోతున్నారని తెలిసి ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ని కోరడం జగన్ రెడ్డి అవకాశవాద రాజకీయానికి నిదర్శనమని టీడీపీ నాయకుడు, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి విమర్శించారు. మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని మూడు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టారు. ఉమ్మడి రాజధాని పేరుతో మీ బినామీ భూముల్ని కాపాడుకోవడానికి కొత్త నాటకానికి ప్రయత్నిస్తున్నారా? అమరావతి రాజధానిగా కొనసాగితే ఇక్కడున్న పేద ప్రజలు, రైతులు బాగుపడతారనే ఉద్దేశ్యంతోనే ఇంత నీచానికి దిగజారారు. ఒక్క రాజధానే కట్టలేక మూడు రాజధాముల పేరుతో ప్రజల్ని మోసగించారు. ప్రపంచం మెచ్చే రాజధానిని నిర్మించాలని చంద్రబాబు అనుకుంటే జగన్ దానిని ధ్వంసం చేసి మూడు ముక్కలాటకు తెరలేపారు. రాజధాని నిర్మాణం కోసం వినియోగించాల్సి నిధులన్నీ సొంత ఖర్చులకు, కేసుల మాఫీకి ఖర్చు పెట్టారే తప్ప రాష్ట్ర ప్రయోజనాలకు ఖర్చు చేయలేదు. ఐదేళ్లుగా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన జగన్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోయారు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓటమికి రాజధాని అంశమే ప్రధాన కారణం. జగన్ తుగ్లక్ చర్యలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ప్రకటనలో బీటెక్ రవి విమర్శించారు.

# అప్పుల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలు

- రూ. 2200 కోట్ల వరల్డ్ బ్యాంక్ అప్పు కోసం చదువులు చట్టుబండలు
- ఆ ఒప్పందం మేరకే డీఎస్సీలకు చెల్లుచీటీ
- జగన్‌రెడ్డి అప్పుల పిచ్చితో ప్రభుత్వ పాఠశాలలకు 4.5 లక్షల విద్యార్థులు గుడ్‌బై
- రాష్ట్రవ్యాప్తంగా 4709 ప్రభుత్వ పాఠశాలలు మూత
- 15,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గండి
- ఎన్నికల ముందు విధిలేక 6,100 పోస్టులతో డీఎస్సీ
- దేశంలోనే గొప్ప విద్యావిధానం అంటే.. ఇదేనా?
- జగన్ ప్రభుత్వాన్ని నిలదీసిన నీలాయపాలెం విజయ్‌కుమార్



అమరావతి: ప్రపంచ బ్యాంకు అప్పుల కోసం జగన్‌రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్‌ను తాకట్టు పెట్టారని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో విద్యావిధానం గొప్పగా ఉందంటూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ అసెంబ్లీలో చెప్పిన మాటలకు, క్షేత్రస్థాయిలో జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్వాకాలకు ఎక్కడా పొంతనలేదన్నారు. మూడేళ్లుగా లక్షలాది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడి వెళ్లినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలలను విలీనం చేస్తూ ఉన్న ఉపాధ్యాయుల్ని సర్దుబాటు చేశారు తప్ప, కొత్తగా నియామకాలు చేపట్టలేదని, 5 ఏళ్ల తర్వాత విధిలేకనే ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో విద్యావిధానం గురించి, జగన్‌రెడ్డి, వైసీపీ ప్రభుత్వం చెబుతున్న గొప్పలకు, వాస్తవ పరిస్థితికి ఎక్కడా పొంతన లేదన్నారు. జగన్ పాలనలో 4.50లక్షల పైచిలుకు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి వెళ్లిపోయారనే వాస్తవం విద్యాశాఖలోని అధికారులకు తెలుసా? విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అయినా ఈ వాస్తవాలు బయట పెట్టారా? నూతన విద్యావిధానం పేరుతో వైసీపీ ప్రభుత్వం చేసిన దిక్కుమాలిన ప్రయోగాలతో దాదాపు 4.50 లక్షల మందికి పైగా విద్యార్థులు గడచిన మూడేళ్లలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోయారనేది వాస్తవం. జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్న ఘనమైన విద్యావిధానానికి విరుద్ధంగా ఏపీ విద్యారంగం పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విజయ్ కుమార్ విమర్శించారు.

### జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతోనే..

ఏపీ పాఠశాల విద్యాశాఖ గణాంకాల ప్రకారమే 2021-22 నాటికి దాదాపు 43లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు. 2023 జూలై నాటికి ఆ సంఖ్య 37.80లక్షలకే పరిమిత మయింది. జగన్‌రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో 4.50 లక్షలనుంచి 5లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు గుడ్ బై చెప్పారు. పేదల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని టీడీపీ ప్రభుత్వం ఎక్కడికక్కడ నివాస సముదాయాలకు సమీపంలోనే ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేస్తే, జగన్‌రెడ్డి వరల్డ్ బ్యాంక్ అప్పు నిబంధనల కోసం పెత్తందారీ పోకడలకు పోయి ప్రతి 3 కిలోమీటర్లకు ఒక పాఠశాల మాత్రమే ఉండాలంటూ వేలాది బడులకు తాళాలేయించారు.

ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వబడుల్లో చేరిన ఒకటో తరగతి విద్యార్థుల సంఖ్య 4.65లక్షల మంది అయితే, ప్రైవేట్ పాఠశాలల్లో కొత్తగా చేరిన వారి సంఖ్య కూడా దాదాపు 4 లక్షలకు చేరింది. ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య గతేడాది 29 లక్షలుగా ఉంటే, ఈ విద్యాసంవత్సరం నాటికి ఆసంఖ్య 34 లక్షలకు పెరిగింది. దాదాపు 5లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరారు. నాడు-నేడు కింద పాఠశాలల్ని తీర్చిదిద్దామని, విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న జగన్‌రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరగడంపై ఏం సమాధానం చెబుతాడని విజయ్‌కుమార్ నిలదీశారు.

### అసలేమిటీ ప్రపంచ బ్యాంక్ రుణం?

SALT (supporting Andhras Learning Transformation) ఒప్పందంలో భాగంగా ప్రపంచ బ్యాంక్ నుంచి 2021లో అయిదేళ్ల కాలానికి గానూ విద్యారంగ అభివృద్ధికి 250మిలియన్ డాలర్ల ప్రపంచ బ్యాంకు రుణం(దాదాపు రూ.2,200కోట్లు) తీసుకున్నారు.మొత్తం ప్రాజెక్టు వ్యయం-1020మిలియన్ డాలర్లు (8,500కోట్లు). దానిలో ప్రపంచ బ్యాంకు వాటా 2,200కోట్లు. కాకపోతే దీనిలో ఒక మెలిక ఉంది. మానవ వనరులమీద ఖర్చును తగ్గించుకోవాలనే నిబంధనను ప్రపంచ బ్యాంక్ పెట్టింది. దాని ప్రకారం విద్యాశాఖలో మానవవనరుల పాత్రను బాగా తగ్గించాలని, ప్రపంచ బ్యాంక్ షరతుకు లోబడి జగన్ సర్కార్ నిస్సిగ్గుగా అప్పు తీసుకుంది. అందువల్లనే తన హయాంలో ఇప్పటివరకు టీచర్ పోస్టుల భర్తీకోసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. పైపెచ్చు హేతుబద్ధీ కరణపేరుతో పాఠశాలల్ని విలీనంచేసి, కొత్త పోస్టులు సృష్టించకుండా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్నే సర్దుబాటు చేసింది.

విద్యారంగాన్ని గొప్పగా ఉద్ధరించినట్టు ఏకంగా గవర్నర్‌తోనే అసెంబ్లీలో అబద్ధాలు చెప్పించింది. మానవ వనరుల తగ్గింపు అంటే ప్రధానంగా ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడమే. జగన్‌రెడ్డి అప్పుల పిచ్చితో తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలతో ప్రాథమిక విద్యా భ్యాసం చేస్తున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి బయటకు వెళ్లిపోవడం ప్రారంభించారు.

ఒక ఊరికి గతంలో రెండు, మూడు ఉండే ప్రాథమిక పాఠశాలల్ని తీసేసి, 3, 4, 5 తరగతుల్ని కూడా ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులు లేకపోవడంతో 1, 2 తరగతుల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడానికి విముఖత చూపారు. గతేడాది 10లోపు విద్యార్థులు ఉన్న బడుల్లో ఈ ఏడాది ఒక్కరు కూడా చేరలేదు. విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వం వందలకొద్దీ పాఠశాలల్ని మూతేసింది. 2021 నుంచి ఇదే తంతు కొనసాగడంతో ఈ విద్యాసంవత్సరం ఆరంభం నాటికి ఆ సంఖ్య మరింత పెరిగిందని విజయ్ కుమార్ చెప్పారు.

### జగన్ రెడ్డి పాలనలో 4,709 పాఠశాలలు మూతపడ్డాయి

2019-20 విద్యాసంవత్సరం నాటికి రాష్ట్రంలో మొత్తం 63,463 పాఠశాలలు ఉన్నాయి. వాటిల్లో కేంద్ర ప్రభుత్వ పాఠశాలలు 61 వేలు అయితే, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు 4,287, స్థానిక సంస్థలు (జడ్పీ, మండల పరిషత్, మున్సిపల్) ఆధ్వర్యంలో నడిచేవి 40,708, ఎయిడెడ్ విద్యాసంస్థలు 2,234, ప్రైవేట్ పాఠశాలలు 16,173 ఉన్నాయి. 2023-24 విద్యా సంవత్సరానికి వాటిలో 58, 754 పాఠశాలలు మాత్రమే మిగిలాయి. మొత్తంగా నాలుగేళ్ల జగన్‌రెడ్డి పాలనలో 4,709 పాఠశాలలు కనుమరుగయ్యాయి.

2019-20లో 2,234ఎయిడెడ్ పాఠశాలలు ప్రభుత్వం అధీనంలో ఉన్నాయి.ఇప్పుడు వాటి సంఖ్య కూడా 787కు పడిపోయింది. 2019-20 విద్యా సంవత్సరంలో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో 1,96,750 మంది విద్యార్థులు చదవగా, ప్రస్తుత విద్యాసంవత్సరం ఆ సంఖ్య 95 వేలకు పడిపోయింది. దాదాపు లక్షమంది ప్రైవేట్ పాఠశాలలకు తరలి పోయారు. అందుకే ఏకంగా ఈ విద్యాసంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య 29 లక్షల నుండి 34లక్షలకు చేరింది.విద్యారంగంలో జగన్‌రెడ్డి,ఆయన ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తే 4.50లక్షల నుంచి 5లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఎందుకు వెళ్లిపోయారు? ఇంత జరిగినా ఏ ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా ముఖ్యమంత్రి విద్యారంగంలో తాను ఉద్ధరించినట్టు గవర్నర్‌తో అసెంబ్లీలో అబద్ధాలు చెప్పించారు?

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోనే ఐబీ (ఇంటర్నేషనల్ బాకలారియేట్) విద్యావిధానం తీసుకొచ్చామని, బైజూస్ కంటెంట్ అందిస్తున్నామని ప్రచారంతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్న జగన్ రెడ్డి 5లక్షల మంది విద్యార్థులు ఎందుకు ప్రభుత్వ బడుల నుంచి వెళ్లిపోయారో సమాధానం చెప్పాలి? నాడు-నేడు మొదటిదశలో 15000స్కూళ్లను కార్పొరేట్ పాఠశాలల కంటే గొప్పగా తీర్చిదిద్దామని చెప్పుకున్నారు. రూ.50,000 కోట్లు ఖర్చుపెట్టేసి, ప్రభుత్వ బడులను సమూలంగా మార్చేశామని ప్రగల్భాలు పలికారు. ఇంత గొప్పగా మార్పులు జరిగితే విద్యార్థులు ఎందుకు లేరని విజయ్ కుమార్ ప్రశ్నించారు.

### మొక్కుబడిగా డీఎస్సీ నోటిఫికేషన్

6100 పోస్టులకి విడుదల చేసిన తాజా డీఎస్సీ నోటిఫికేషన్లో పేర్కొన్న పోస్టులు ఏమింటే... ఎస్జీటీలు - 2280, స్కూలు అసిస్టెంట్స్ -2299, టీజీటీలు - 1264, పీజీటీలు - 215, ప్రిన్సిపాల్ పోస్టులు-42. అంటే ఈ పోస్టుల ఖాళీలన్నీ ఇంతకు ముందు నుంచీ ఉన్నవే. కానీ ఇప్పటివరకు భర్తీ చేయలేదు. కావాలనే జగన్ సర్కార్ పోస్టుల భర్తీని వాయిదా వేస్తూ వచ్చింది అనడానికి ఇదే నిదర్శనం. ప్రపంచ బ్యాంక్ నిబంధనకు విరుద్ధంగా పోస్టులు భర్తీచేసేందుకు కూడా ప్రభుత్వం సాహసించలేకపోయింది. పోస్టుల భర్తీ సంగతి పక్కన పెడితే, హేతుబద్ధీకరణ పేరుతో టీచర్లను తగ్గించే ప్రయత్నం చేశారు. పాఠశాలల్ని విలీనం చేస్తున్నామంటూ, మూసేశారు. ఇప్పుడేమో... ఎన్నికలు సమీపించాయి కాబట్టి మొక్కుబడిగా 6,100 పోస్టులకు డీఎస్సీ విడుదలచేశారు. ఎన్నికల ముందు నిరుద్యోగులపై జగన్‌రెడ్డికి ఎంత ప్రేమ.. ఎంత ఔదార్యమో కదా! ఐబీ విద్యావిధానంలోని గుట్టుమట్లు,బైజూస్ కంటెంట్ వెనకున్న కథాకమామీషు ఏమిటో త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని విజయ్ కుమార్ చెప్పారు.

### అధికారపార్టీ ఎమ్మెల్యేలే ఎదురు తిరిగారు

ప్రాథమిక పాఠశాలల్ని విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ ఎమ్మెల్యేలే ఎదురు తిరిగారు. 70 మంది అధికారపార్టీ ఎమ్మెల్యేలు మంత్రి బొత్సకు లేఖ రాస్తే, ఆయన కిందమీదా పడి కేవలం ఒక 10పాఠశాలల్ని మాత్రమే విలీనం కాకుండా కాపాడగలిగారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వైసీపీ ఎమ్మెల్యేలే తప్పుపట్టినా జగన్‌సర్కార్ అప్పుల కోసం తాను అనుకున్న విధం గానే ముందుకు వెళ్లింది. విలీనం పేరుతో ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులకు చెందిన విద్యార్థుల్ని హై స్కూళ్లకు తరలించారు. దాంతో 4,234 ప్రాథమిక పాఠశాలలు మాయమయ్యాయి. 3,4,5 తరగతులు లేకపోవడంతో 1,2 తరగతులకు ఒక్క ఉపాధ్యా యుడే దిక్కయ్యాడు. దాంతో రాష్ట్రంలో 9వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఏర్పడ్డాయి. ప్రభుత్వ నిర్ణయంతో కాస్త ఆర్థికంగా భారమైనా ప్రైవేట్ పాఠశాలల్లో అయితే 1 నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసే అవకాశముందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ బడులు మాన్పించారు. జగన్ సర్కార్ తీసుకొచ్చిన జీవోనెం-117తో విద్యార్థులు లేక రాష్ట్రంలో 500 వరకు ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని విజయ్‌కుమార్ తెలిపారు.

## ఐదేళ్ల వరకు ఒక్క డీఎస్సీ కూడా ఎందుకు వేయలేదు?

అధికారంలోకి వచ్చిన ఐదేళ్ల వరకు జగన్‌రెడ్డి ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఎందుకు ఇవ్వలేదు? టీడీపీ ప్రభుత్వం దిగిపోయే ముందు కూడా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో 23వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్న జగన్, తాను ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క టీచర్ పోస్ట్ కూడా డీఎస్సీద్వారా ఎందుకు భర్తీ చేయలేదు? టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో (2014-19 మధ్యన) 18వేల మంది ఉపాధ్యాయుల్ని కొత్తగా నియమిస్తే, జగన్‌రెడ్డి తన హయాంలో ఇప్పటివరకు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రిటైరైన వారిస్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో సహజంగానే పాఠ శాలలు మూతపడతాయి. ఆ ఆలోచనతోనే జగన్‌రెడ్డి సర్కార్ నాలుగున్నరేళ్లవరకు ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయకుండా, విలీనం పేరుతో పాఠశాలల్ని మూసేసింది. 27వేల మంది ఉపాధ్యాయులు తగ్గిపోయారని వైసీపీ ప్రభుత్వం నియమించిన బాలకృష్ణన్ కమిటీనే చెప్పిన నేపథ్యంలో తాజాగా 6,100 పోస్టులతో డీఎస్సీ ఇచ్చి, ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో ఎందుకు దారుణంగా కోత పెట్టిందో కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలి. 2021లో ప్రపంచబ్యాంక్‌తో జగన్‌రెడ్డి సర్కార్ చేసుకున్న ఒప్పందం వల్లే అటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు, ఇటు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గండిపడిందని విజయ్ కుమార్ తెలిపారు.






# 10 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేసిన జగన్ రెడ్డి

- జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేది యువతే..
- ఎన్నికల ముందు డీఎస్సీ పేరిట మోసం
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



**వినుకొండ (చైతన్యరథం):** ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేసేందుకు సీఎం జగన్ రెడ్డి దగా డీఎస్సీని విడుదల చేయటం దుర్మార్గమని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత మరియు టిఎన్ఎస్ఎఫ్, ఐ .టీడీపి అధ్వర్యంలో మెగా డీఎస్సీ ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్, స్తూపం సెంటర్ నుండి నరసరావుపేట రోడ్డు నందుగల అంబేద్కర్ గారి విగ్రహం వద్ద వరకు చేపట్టిన నిరసన ర్యాలీకి జీ.వి ఆంజనేయులు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే నాలుగేళ్లగా ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని నిరుద్యోగ వ్యతిరేక వైసిపి ప్రభుత్వం నేడు యువతను మోసం చేసేందుకు 6100 ఉపాధ్యాయ పోస్టులకు ఎన్నికల ముందు డీఎస్సీ ఇవ్వటం ముమ్మాటికీ మోసమే అన్నారు. చాలామంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకొని అర్థాకరితో మగ్గుతుంటే దుర్మార్గపు ప్రభుత్వం దగా చేసిందన్నారు. 24 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రభుత్వం ఇస్తుందని ఆశించిన నిరుద్యోగుల ఆశను ఈ ప్రభుత్వం అడియాసలు చేసి దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఎన్నికల ముందు ప్రత్యేక డీఎస్సీ ఇస్తానని అధికారులకు రాగానే జగన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మి బలిసిన జగన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా యువతను నట్టేట ముంచారని విమర్శించారు. టిడిపి పాలనలో చంద్రబాబు నాయుడు లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని వివరించారు. నిరుద్యోగులకు జాబు రావాలంటే టిడిపి జనసేన సంయుక్త ప్రభుత్వం ద్వారా బాబు రావాల్సిందేనని తెలిపారు. ఎన్నికల ముందు దగా కోరు జగన్ రెడ్డి మాటలు విని ఓట్లేసిన యువతకు చేసిన దగాపై పోరాడుతున్న నేటి యువతే జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి గద్దె దించటం ఖాయమని అన్నారు. కల్తీ మద్యం, గంజాయి, ఇసుక, మట్టి అమ్ముకుంటూ జగన్ రెడ్డి వేల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక జగన్ రెడ్డి తీసుకొచ్చిన గంజాయి మత్తులో యువత అన్యాయం అయిపోతుందని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో కల్తీ మద్యం ద్వారా 35 లక్షల మంది అనారోగ్య పాలై, 5200 మంది కల్తీ మద్యంతో ప్రాణాలు కోల్పోయారని వివరించారు. నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి యువత తగిన గుణపాఠం చెప్పుందని, అందుకు నిదర్శనం రాష్ట్రంలో నేడు ప్రభుత్వంపై యువత వ్యతిరేకతేనని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బోడేపూడి శంకర్ వినుకొండ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు లగడపాటి శ్రీనివాస్, జానీ, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హను మంతరావు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిషోర్, మాజీ తెలుగు యువత అధ్యక్షులు వీరగంధం ఆనంద్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చింత గంగయ్య, జిమ్ జానీ, సాహెబా, పల్నాడు జిల్లా తెలుగు విద్యార్థి అధికార ప్రతినిధి వీర గంధం ప్రశాంత్, వినుకొండ పట్టణ మరియు ఐదు మండలాల తెలుగు యువత అధ్యక్షులు తోమాటి కాశీశ్వర్ రావు, గోనుగుంట్ల ధనుంజయరావు, బొల్లా సుబ్బారావు, ఎంకే రెడ్డి, నిమ్మకాయల బాబు రావు, మేడ అశోక్, మేదరమెట్ల అనీల్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరీం టౌన్ అధ్యక్షుడు కాజా,సాయి , చంద్రశేఖర్ రెడ్డి,సంతోష్ కుమార్, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.నాయకులు అన్ని మండల పార్టీ అధ్యక్షులు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల మురళీకృష్ణ యాదవ్ గంగినేని రాఘవ దబ్బా సుభాని, సిద్ధారపు ఫరీదు, పాల్గొన్నారు.

## చేనేత మహిళలకు 10వ విడత రాట్నాల పంపిణీ



- నారా లోకేష్ ఆర్థిక సహకారంతో అధునాతన రాట్నాలు
- స్థానిక నాయకులతో రాట్నాలు పంపిణీ చేయించిన నారా లోకేష్

**మంగళగిరి (చైతన్యరథం):** చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 10వ విడతలో మంగళగిరి పట్టణంలోని 8, 19, 21, 22, 26 వార్డులకు చెందిన 50 మంది చేనేత మహిళలకు చేనేత కమిటీ నాయకులు రాట్నాలు అందజేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో చేనేత కమిటీ నాయకులైన రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో రాట్నాలు పంపిణీ చేశారు. తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు ఆర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా నారా లోకేష్ చేనేతకు చేయూత అనే కార్యక్రమాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో చేనేతల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేతలను జగన్‌మోహన్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు.

చేనేత ముడి సరుకులు విపరీతంగా పెరిగిపోవడం వల్ల పనులు లేక చేనేత కార్మికులు జీవనోపాధికి దూరమయ్యారన్నారు. జగన్ అసమర్థత వల్ల 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. టీడీపీ పాలనలో అమలుచేసిన చేనేత పథకాలను సీఎం జగన్ నిలిపి వేశారన్నారు. టీడీపీ హయాంలో నేతన్నల సంక్షేమం కోసం నూలు, రంగులపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, చేనేత పొదుపు నిధి, రంగులు, మరమగ్గాలకు భారీగా సాయం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ తిరువీధులు బాపనయ్య, 22 వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు కాశిన కొండలరావు, బలభద్ర రమేష్, పట్టణ బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి వడిశా నరేష్, నియోజకవర్గ బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ బూదాటి శ్రీనివాసరావు, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, కాట్రు రవికుమార్, పేరం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నదుల అనుసంధాన రూపకర్త చంద్రబాబు

- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం (చైతన్యరథం):** ఈ దేశంలో నదుల అనుసంధానం చేసిన గొప్ప నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు. మంగళవారం శేరినరసన్నపాలెం గ్రామ శివారు ముందడుగు కాంప్లెక్స్, వేలేరు గ్రామాల్లో నిర్వహించిన బాబుష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందడుగు కాంప్లెక్స్ ప్రాంతంలోని ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వేలేరు గ్రామ ప్రధాన కూడలిలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... పట్టిసీమ ద్వారా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి 2015 నుంచి 2019 వరకు 358 టీఎం.సీలు గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు అందించడం వలన కృష్ణాడెల్టా పరిధిలోని 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాకుండా భారతదేశ జీడీపీలో కృష్ణా జిల్లా 2వ స్థానంలో నిలిచిందని, పట్టిసీమ వలన గత తెలుగుదేశం ప్రభుత్వంలో గన్నవరం మెట్ట ప్రాంతంలోని 30వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందితే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వలన గోదావరి జలాలు గన్నవరం మెట్ట ప్రాంతానికి సక్రమంగా అందలేదని తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంపాపురం దగ్గర పోలవరం నుంచి ఏలూరు కాలువకు గోదావరి జలాలను అందించే ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బాపులపాడు గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లోని మెట్ట ప్రాంతంలో ఉన్న చెరువులన్నింటికి ఒక ప్రణాళిక ప్రకారం సాగునీరు అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయ కర్త చలమల శెట్టి రమేష్ బాబు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలి

- న్యాయవాదుల రిలే నిరాహార దీక్షకు నసీర్ సంఘీభావం



**గుంటూరు (చైతన్యరథం):** ప్రజా వ్యతిరేక భూమి హక్కు చట్టంను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత 44 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మహమ్మద్ నసీర్ సంఘీభావం తెలియజేశారు.

ప్రజా వ్యతిరేక భూమి హక్కు చట్టం రద్దు చేసేదాకా తమవంతు సహాయ సహకారాలు టీడీపీ తరుపున ఉంటాయని హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవోలను రద్దు చేస్తామన్నారు.

# అరాచక పాలన అంతం కోసమే 'రా కదలిరా'

- 17న ఇంకొల్లులో అధినేత చంద్రబాబు భారీ సభ
- 14న ఉదయం 9:30 గంటలకు సభా వేదిక వద్ద భూమి పూజ
- మధ్యాహ్నం పార్లమెంట్ కమిటీ సమావేశం
- లక్ష మంది లక్ష్యంగా... సభా ఏర్పాట్లు
- సభ స్థలాన్ని పరిశీలించిన బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



బాపట్ల (చైతన్యరథం): అరాచక పాలనను సాగనంపేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రా కదలిరా సభతో శంఖారావం పూరించనున్నట్లు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధిలో రా కదలిరా బహిరంగ సభ ఇంకొల్లులో నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తో కలిసి బహిరంగ సభ స్థలాన్ని ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ దౌర్జన్యాలు అరాచకాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఎండ కట్టేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు అవిశ్రాంతంగా పోరాడుతున్నారన్నారు. వైసిపి దౌర్జన్యాలు ధమనకాండను ఎదుర్కొంటూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహాశక్తిగా ఆవిర్భవించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షం పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రజలకు జగన్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాన్ని వివరించి ప్రజలను చైతన్యం చేసేందుకు రా కదలిరా పేరుతో అధినేత చంద్రబాబు తారకరామా విజయభేరి ప్రాంగణంలో ఈ నెల 17న సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభకు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి లక్షకుపైగా ప్రజల హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ నిస్మరించి, ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభతో వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలకాలన్నారు.

**ఇంకొల్లు భారీ ఏర్పాట్లు...**

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ పరిధిలోని పార్లమెంట్ రథసారథి ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో జరుగుతున్న ఈ భారీ బహిరంగ సభకు లక్ష మంది లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంకొల్లు లోని పావులూరు రోడ్డులో టిటిడి కళ్యాణ మండపం సమీపంలో 25 ఎకరాలలో ఈ సభ నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం 9:30 గంటలకు సభా ప్రాంగణం సమీపంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, కోసం భూమిని చదును చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

**11:30 గంటలకు పార్లమెంట్ కమిటీ సమావేశం...**

రా కదలిరా బహిరంగ సభ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు కమిటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు.

## వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

పామర్రు (చైతన్యరథం): జగన్ రెడ్డి అరాచకాలు, అకృత్యాలకు బలైన వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పెదపారపూడి మండలం దోసపాడులో 50 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరాయి. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దోచుకోవడం తప్ప చేసిందేమీ లేదు. దాడులు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. హత్యలు, అరాచకాలు తప్ప అభివృద్ధి లేదు. ధరల బాదుడు, పన్నుల పోటుతో ప్రజల్ని జలగలా పీక్కు తింటున్నాడని పేర్కొన్నారు. జగన్ రెడ్డి చేసిన మోసాన్ని ప్రజలు గుర్తించారు. నెత్తిన ముద్దు పెట్టి, చేతిలో చెయ్యేసి ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారు. ఐదేళ్లలో ధరల బాదుడు, అప్పుల ద్వారా ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు. తన జేబులు నింపుకోవడంపై ఉన్న శ్రద్ధ.. ప్రజల బాగోగులు చూడడంలో జగన్ రెడ్డి ఏనాడూ చూపలేదు. ఇలాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం బాధాకరమని వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,పార్లమెంటు నాయకులు,నియోజకవర్గ నాయకులు,మండల అధ్యక్ష కార్యదర్శులు,జనసేన మండల అధ్యక్ష కార్యదర్శులు, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుయువత, తెలుగు మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితులకు మండలి ఆర్థిక సాయం



అవనిగడ్డ (చైతన్యరథం): సోమవారం రాత్రి పులిగడ్డ పసుమట్ల కాలనీలో అగ్నిప్రమాదం సంభవించి అగ్నికి ఆహుతైన రెండు గృహాలను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తనయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారికి అన్నివిధాలుగా అండగా నిలబడతామని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మహిళను పరామర్శించారు. అగ్నిప్రమాదంలో తమ గృహాలను కోల్పోయి కట్టుబట్టలతో నిలిచిన పొనుగుమాటి ఏడుకొండలు, వీర రాఘవులకు తక్షణ సహాయంగా 10,000 రూపాయలను అందచేశారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన సహాయం త్వరితగతిన అందేలా కృషిచేస్తామని తెలిపారు.

## అంబేద్కర్‌కు ఘోర అవమానం

- వైఎస్ఆర్ పాదాల కింద రాజ్యాంగ నిర్మాత విగ్రహమా?
- పులివెందులలో వైసీపీ దుస్సాహసం
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): పులివెందుల పాతబస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహం పాదాల కింద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేయడం దుర్మార్గమని, పులివెందులలో వైసీపీ మరో దుస్సాహసానికి ఒడిగట్టిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. రాష్ట్రంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని నిలిపి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నానని చెబుతున్న జగన్... తన సొంత నియోజకవర్గం పులివెందులలో మాత్రం తండ్రి వైఎస్ఆర్ విగ్రహం పాదాల వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇది దళితుల్ని అవమానించడం కాదా? జగన్‌రెడ్డికి దళితులంటే ఎంతటి చిన్నచూపుందో ఈ సంఘటన చూస్తేనే అర్థమౌతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల అంబేద్కర్ విగ్రహాలు తొలగించి వైఎస్ఆర్ విగ్రహాలు నెలకొల్పిన వైసీపీ నేతల పిచ్చి పరాకాష్టకు చేరడంతో అంబేద్కర్ విగ్రహన్ని అవమానిస్తున్నారని అన్నారు. దళిత ఓట్ల కోసం అంబేద్కర్ ను ఆకాశంలో చూపించిన జగన్... సొంత నియోజకవర్గంలో ఇటువంటి అవమాన కర చర్యలకు పాల్పడ్డారని అన్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ లేని ప్రేమను ఒలకబోస్తున్న జగన్‌రెడ్డి... వాస్తవంలో ఎంత పెత్తందారుడో ఈ చర్యలను చూసి దళితులు అర్థం చేసుకోవాలన్నారు.

ఆడుదాం ఆంధ్ర ముగింపు అంతా ఆర్భాటమేనని, రాజకీయ ప్రచార వేదిక ఆడింది ఆడించింది వైసీపీ నేతలేనని, విజేతలను ఎంపిక చేసింది కూడా వైసీపీ నేతలు అని పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 10 లక్షల మంది నిరుద్యోగులను జగన్ మోసం చేశారని, ప్రతి ఏడాది జాబితా క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తానని జగన్ నిరుద్యోగులను మోసం చేశారని ఆయన విమర్శించారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తానని జగన్ ఎన్నికల ప్రచారంలో జగన్ హామీ ఇచ్చి ఇప్పుడు చేపల మార్కెట్లు తెరిచాడని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

# సంచార జాతుల సత్తా జగన్ రెడ్డికి చూపిద్దాం : మణికంఠ

- ఐదేళ్లలో ఎంబీసీల కోసం రూపాయి కూడా ఖర్చు చేయలేదు
- చంద్రబాబుతోనే ఎంబీసీల బతుకులు బాగుపడతాయి
- వచ్చే ఎన్నికల్లో ఎంబీసీలంతా ఏకమై జగన్ రెడ్డిని గద్దె దించుదామని శపథం



విజయవాడ (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో సంచార జాతుల సత్తా ఏంటో జగన్ రెడ్డికి చూపించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కత్తుల మణికంఠ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాలతో విజయవాడలోని పార్టీ కార్యాలయంలో సంచారజాతుల (ఎంబీసీ) రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

టీడీపీ ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ పెంద్ర రమేష్ సభా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా బీసీ సాధికారసమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్, కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ (నాగబాబు) హాజరయ్యారు. ఐదేళ్లుగా జగన్ రెడ్డి ఎంబీసీలను దగా చేశాడని మండిపడ్డారు. గతంలో కార్పొరేషన్ ద్వారా రుణాలిచ్చారు. ఆదరణతో అండగా నిలిచారు. సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సహిస్తే.. జగన్ రెడ్డి ఎంబీసీలను రోడ్డున పడేశాడని మణికంఠ ధ్వజమెత్తారు.

**బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ..** జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు, అనేక హామీలు ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత సంచార జాతుల నోట్లో మట్టి కొట్టాడన్నారు. జగన్ రెడ్డి పాదయాత్రలో సంచార జాతర (ఎంబీసీ) వారికి శాసనమండలి సభ్యుని అవకాశం కల్పిస్తానన్న హామీని తుంగలో తొక్కాడు. ఎంబీసీ కార్పొరేషన్‌ను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించాం. 100 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని గాలికొదిలేశాడు. ఎంబిసిలకు అట్రాసిటీ యాక్ట్ హామీకి తూట్లు పొడిచాడు. ఎంబీసీల ఆర్థిక ఎదుగుదలను అనగదొక్కాడు. ఎంబీసీ కార్పొరేషన్ కి రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా దగా చేసిన వ్యక్తి జగన్ రెడ్డి. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ వల్ల తన కులాలకు ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కులంలోని పేదల బతుకుల్ని తాకట్టు పెట్టి జగన్ రెడ్డి భజన చేస్తున్నాడన్నారు. చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాజకీయంగా, ఆర్థికంగా ఎంబీసీలు బాగుపడతారన్నారు. సైకో జగన్ రెడ్డిని గద్దె దింపడమే లక్ష్యంగా ఎంబీసీలంతా కలిసి పని చేయాలని వీరంకి వెంకట గురుమూర్తి పిలుపునిచ్చారు.

**సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి గోపాల్ మాట్లాడుతూ...**

మా ఎంబీసీలకు తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఆ కార్పొరేషన్ ద్వారా నిధులిచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేసిందన్నారు. రేపు అధికారంలోకి వచ్చాక సంచార జాతులకు దేవాలయ పాలక మండళ్లలో అవకాశం కల్పించాలని కోరారు. అదే విధంగా ప్రతి జిల్లాలో డీఎస్టీ పాఠశాల ఏర్పాటు చేయాలి. ఎంబీసీలకు అట్రాసిటీ చట్టంతో రక్షణ కల్పించాలని కోరారు.

**రుద్రాక్షల కులయప్ప బాలసంతో బహురూపీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ...**

రాష్ట్రంలో సంచార జాతుల్ని తొలిసారిగా గుర్తించిన పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని సంచార జాతులకు పునరుజ్జీవం కల్పించుకోవాలన్నారు. దగా చేసిన జగన్ రెడ్డిని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర, రాష్ట్ర ఎంబిసి ఫెడరేషన్ కన్వీనర్ పెంద్ర రమేష్, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరక శ్రీనివాస్, ఎస్వి గోపాల్, రుద్రాక్షల కులయప్ప, ఇందిర, మధు, ప్రభు, నారాయణ, వెంకటేష్ తదితరులు ఎంబిసి నాయకులు పాల్గొన్నారు.

## జగన్ పాలన నచ్చక వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

- కాగిత ఆధ్వర్యంలో పార్టీ కండువాతో ఆహ్వానం



పెడన (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి పరిపాలన నచ్చక వైసీపీ నాయకుల అరాచకాలకు భరించలేక తెలుగుదేశం పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. నియోజకవర్గం గూడూరు మండలంలో కోకా నారాయణ పాలెం గ్రామం నందు పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ నాయకత్వంలో పనిచేసేందుకు వైసీపీ నుండి 10 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ చేరి వారిని కాగిత పార్టీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వీరందరూ కూడా ఈ జగన్మోహన్ రెడ్డి పరిపాలన నచ్చక వైసీపీ నాయకుల అరాచకాలకు భరించలేక తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకోవటం జరిగిందని వారు చెప్పారు. అదేవిధంగా కృష్ణ ప్రసాద్ సారధ్యంలో పనిచేసి ఆయనతో వెన్నంటి ఉండి పార్టీ కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు కాగితకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షులు పోతన లక్ష్మీనరసింహస్వామి, తదితరు టీడీపీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు.

# టీడీపీ హయాంలోనే బీసీల అభ్యున్నతి

- జయహో బీసీ సదస్సులో ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): టీడీపీ ప్రభుత్వ హయాంలోనే బీసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందారని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం, టేకి గ్రామంలో "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలసి క్లస్టర్ 9లో యూనిట్ 39లో ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం బీసీ సాధికారిక కమిటీ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన "జయహో బీసీ" సదస్సులో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు ఆదరణ పథకంతో బీసీలను అన్నివిధాలా ఆదుకోవడం జరిగిందన్నారు. 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పరికరాలు, 125 కులాలకు ఆర్థికసాయం తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. బీసీలకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం 5 సంవత్సరములు పూర్తవు తున్నప్పటికీ బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు, వైసీపీ ప్రభుత్వం రాగానే 24 శాతానికి తగ్గించారని ప్రజలకు వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను రద్దు చేశారన్నారు. కనీసం బీసీ భవనాలను కూడా పూర్తిచేయలేకపోయారన్నారు. బీసీలకు ఏం చేశారని వైసీపీ నేతలు సాధికార యాత్ర చేపడుతున్నారని నిలదీశారు. ప్రతీ ఒక్కరి ఆదాయం పెరిగితేనే నిజమైన అభివృద్ధి అని అన్నారు. టీడీపీ పాలనలో బీసీలకు ఎంత మేలు జరిగిందో, వైసీపీ పాలనలో బీసీలు ఏం కోల్పోయారో జయహో బీసీ సదస్సు ద్వారా తెలియజేస్తున్నామని చెప్పారు. జయహో బీసీ లక్ష్యాలను పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయికి తీసుకువెళ్లేలా చంద్రబాబు ప్రణాళికను ప్రజలకు వివరించారు. చెత్తపై కూడా సీఎం జగన్ పన్ను వేశారని విమర్శించారు. కరెంట్ ఛార్జీలు విచ్చలవిడిగా పెంచారని మండిపడ్డారు. అనంతరం టేకి గ్రామ వై.ఎస్.ఆర్ పార్టీకి చెందిన గుత్తుల వీరబ్రహ్మం, పితాని సత్యన్నారాయణ లు ఎమ్మెల్యే వేగుళ్ళ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే టీడీపీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి.సి నాయకులు, టీడీపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అడుగుదాం ఆంధ్రా... బహిరంగ సభ విజయవంతం చేయాలి

- కొనకళ్ళ నారాయణ రావు, దండమూడి చౌదరి



మచిలీపట్నం (చైతన్యరథం): అడుగుదాం ఆంధ్రా బహిరంగ సభ విజయవంతం చేయాలని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, దండమూడి చౌదరి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 25న కృష్ణా జిల్లా టీడీపీ యువత ఆధ్వర్యంలో అడుగుదాం ఆంధ్రా... భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని మచిలీపట్నం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొనకళ్ళ నారాయణరావు, దండమూడి చౌదరి వెల్లడించారు. అనంతరం అడుగుదాం ఆంధ్రా... సభకు సంబంధించిన పోస్టర్ ని కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో అబద్ధపు వాగ్దానాలతో రాష్ట్రంలోని యువత ఓట్లను కొల్లగొట్టాడు. తాను అధికారం వచ్చిన తర్వాత రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇస్తానని ఇవ్వకుండా యువతను మోసం చేశారని, యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగ ఆంధ్ర ప్రదేశ్‌గా జగన్మోహన్ రెడ్డి మార్చారని అదేవిధంగా పరిశ్రమలలో స్థానికులకు 75% ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నేడు జె టాక్స్ కట్టలేక రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమ నెలకొలపడం లేదని గంజాయి ఉత్పత్తిలో నెంబర్ వన్‌గా రాష్ట్రాన్ని మార్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్‌గా మార్చితే జగన్‌రెడ్డి గంజాయి హబ్‌గా మార్చాడని దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో దగా పడిన ప్రతి యువతను మేలుకొలుపుతూ ఫిబ్రవరి 25వ తారీఖున ఉయ్యూరు జంక్షన్లో యువత కోసం యువత భవిష్యత్తు కోసం కృష్ణాజిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని, దీనికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొని యువతకు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంకు వేలాదిగా యువత కదిలి వచ్చి అడుగుదాం ఆంధ్రా... సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## వైసీపీ నుండి నాయీబ్రాహ్మణులు టీడీపీలో చేరిక

- పార్టీలోకి ఆహ్వానించిన పాశిం సునీల్



గూడూరు (చైతన్యరథం): గూడూరు పట్టణం నుండి వైసీపీ కి చెందిన 50 కుటుంబాల నాయి బ్రాహ్మణ వారిని,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, పార్లమెంట్ కమిటీ నాయి బ్రాహ్మణ సాధికార సభ్యులు ఈదర శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గ ఇంచార్జ్ పట్టణం నుండి వావిల్ల శివయ్య, మాగులూరి మాదవ, మంగళపూరి గురునాదం, గోపాల్, దనంజయ, చెన్నుపల్లి శ్రీనివాసులు తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వారు మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నాయీబ్రాహ్మణల కోసం ఆదరణ పథకం కింద వారికి సహాయం చేశారని,ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారిని మోసం చేసిందన్నారు. ఇక ఈ మోసపు మాటలు నమ్మలేమని, మేమందరం చంద్రబాబు నాయుడుకి మద్దతుగా వచ్చి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై
# విస్తృత ప్రచారం చేయాలి

- కార్యకర్తలకు పిలుపునిచ్చిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలు విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. రానున్న తెలుగుదేశం- జనసేన ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమం అందించాలన్న లక్ష్యంతోచంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడి ఆలోచనలతో రూపొందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తెలుగుదేశంపార్టీ శ్రేణులు తీసుకువెళ్లాలని పుల్లారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని రజక కాలనీ, సీ.ఆర్ కాలనీలలో సోమవారం సాయంత్రం సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. తల్లికి వందనం పేరిట ఇంటిలో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉన్నా, అందరికీ ఒక్కొక్కరికీ 15,000 చొప్పున ప్రతీ ఏటా ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేస్తామని, ప్రతీ ఇంటికి ఒక సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, 18 ఏళ్లు నిండిన మహిళకు 60సంవత్సరాలు వచ్చే వరకూ నెలకు 1500 రూపాయలు ఇస్తామని, నిరుద్యోగ యువతకు నెలకు 3,000 భృతిని అందిస్తామని, ప్రతీ రైతుకు 20,000 రూపాయలు పంట సాయం కోసం అందిస్తామని తెలిపారు.ఈ సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మహిళలే బాధ్యత తీసుకుని ప్రతీ కుటుంబానికి ప్రస్తుత ప్రభుత్వం కంటే మరింత మెరుగైన సంక్షేమం అందిస్తామని తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు తోట రాజా రమేష్ గారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మారితే ప్రస్తుతం అమలయ్యే పథకాలు అన్నీ ఆపేస్తారని, వాలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తారని చేస్తున్న దుష్ప్రచరాన్ని,మీ ప్రచారంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలను ప్రత్యేకంగా ప్రత్తిపాటి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పటాన్ సమద్ ఖాన్, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జనసేన నాయకులు మునీర్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ప్రజలకు తప్పని మంచి నీటి కష్టాలు

- రోజురోజుకి పెరుగుతున్న డయేరియా కేసులు
- నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం) : ప్రజలకు మంచినీరు అందించడంలో వైసిపి ప్రజాప్రతినిధులు,గుంటూరు నగరపాలక సంస్థ పూర్తిగా వైఫల్యం చెందిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. మంచినీరు కలుషితమై ప్రజలు డయేరియా బారిన పడుతుంటే అధికారులకు,వైసీపీ ప్రజా ప్రతినిధులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు.గడచిన పదిరోజుల్లో కలుషిత మంచినీరు తాగి ఇద్దరు మరణించగా, అనారోగ్యంతో వేలమంది ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారని పేర్కొన్నారు. కలుషిత నీరు తాగి పేదలు చనిపోతుంటే ముఖ్యమంత్రి తనకు సంబంధం లేదన్నట్టు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం నిజంగా బాధాకరం. మంచినీరు కలుషితం అవుతున్న ఇప్పటివరకు ఆయా ప్రాంతాలలో కనీసం మరమ్మత్తులు కూడా వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.రోజు రోజుకి డయేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు.కేసులు ఎక్కువగా నమోదు కాకుండా అధికారులు,వైసిపి ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణం అన్నారు.ఆరోగ్యశాఖ మంత్రి ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలని హితవు పలికారు.మరో రెండునెలల్లో ప్రజల్ని ఓట్లు అడగడానికి సిద్ధమవుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి ఘటనలపై నిజంగా సిగ్గుపడాలన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం జగన్ రెడ్డి సర్కార్ కు ఇదేమి కొత్తకాదని ఎద్దేవా చేశారు.



# డైనమిక్ లుక్‌లో రుహానీ

వరుణ్‌తేజ్ తొలిసారిగా నటిస్తున్న బాలీవుడ్ చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో వరుణ్‌తేజ్ ఐఏఎఫ్ ఆఫీసర్‌గా నటిస్తుండగా, మానుషీ చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. ఈ సినిమాకు మరో గ్లామర్ రుహానీ శర్మ. ఇందులో ఈమె ఎయిర్ ఫోర్స్ పైలెట్‌గా నటిస్తున్నారు. పాత్ర పేరు తాన్యా శర్మ. ఆమె లుక్ పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. పైలెట్ యూనిఫామ్‌లో ఆమె డైనమిక్‌గా కనిపించారు. దేశంలోని వైమానిక దళ వీరుల అలుపెరుగని పోరాటాన్ని , దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొనే సవాళ్లను అద్భుతంగా ఆవిష్కరించే ఈ చిత్రానికి శక్తి ప్రతాప్‌సింగ్ హడ దర్శకుడు. మార్చి ఒకటిన తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి.

# 16న ఊరు పేరు భైరవకోన




సందీప్ కిషన్ కథానాయకుడిగా వి.ఐ ఆనంద్ తెరకెక్కించిన చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారం లో భాగంగా సందీప్ కిషన్ తాను ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులు గురించి మాట్లాడారు. " ధనుష్ నుంచి ఫోన్ కాల్ వచ్చిన వెంటనే సినిమా చేయడానికి అంగీకరించాను. " అని సందీప్ పేర్కొన్నారు. థ్రిల్లర్, ఫాంటసీ కథాంశంతో రూపొందిన చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలు. సోషల్ మీడియాలో బాగా వైరల్ అయిన ఇందులోని పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి. ప్రేమికుల రోజున 14న వంద స్క్రీన్లపై ప్రీమియర్ షోలను ప్రదర్శిస్తున్నట్లు సందీప్ ప్రకటించిన విషయం తెలిసిందే. సందీప్ కిషన్, విజయ్ సేతుపతి, గౌతమ్మేనన్ ప్రధాన పాత్రధారులుగా 'మైఖేల్' చిత్రం రూపొందుతోంది. రంజిత్ జయకోడి దర్శకుడు. దివ్యంశ కౌశిక్, వరలక్ష్మీ శరత్ కుమార్, వరుణ్ సందేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఒక రైతుబిడ్డగా 'రాజధాని ఫైల్స్' నిర్మించాను: రవిశంకర్






రైతుల కష్టాలు, కన్నీళ్ళు, వారి క్షోభ ప్రధానాంశాలుగా రూపొందిన సినిమా 'రాజధాని ఫైల్స్'. తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ నిర్మించిన చిత్రమిది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 15న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్‌కుమార్, వాణీవిశ్వనాథ్, దర్శకుడు భాను, నిర్మాత కంఠంనేని రవిశంకర్, ఇతర నటీనటులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత కంఠంనేని రవిశంకర్ మాట్లాడుతూ "ఒక సామాజిక బాధ్యతతో సినిమా రంగానికి వచ్చాను. మనం తీసే సినిమా సమాజానికి ఎంతో కొంత ఉపయోగపడాలనే ఉద్దేశంతోనే ఈ సబ్జెక్ట్‌ని ఎంపిక చేసుకోవడం జరిగింది. నేను రైతు బిడ్డను. రైతులు పడుతున్న కష్టం, వారి వ్యథను చూసి నా వంతుగా ఏదో ఒకటి చెయ్యాలనుకున్నాను. మీడియాలో 24 ఏళ్ళ నుంచి వున్నాం. దానికి ఎక్స్‌టెన్షన్‌గా సినిమాల్లోకి వద్దామనుకున్నప్పుడు రైతులు పడుతున్న బాధ చూశాం, వారి కష్టం చూశాం, వారి త్యాగం చూశాం. ఒక రైతు బిడ్డగా అది నాక్కూడా తెలుసు. ల్యాండ్ ఎక్విషన్ కారణంగా ఎన్ని వందల ప్రాజెక్టులు ఈ దేశంలో ఆగిపోయాయో చూశాం.

అటువంటిది స్వచ్ఛందంగా కొన్ని వేల ఎకరాల భూములను రైతులు ఇస్తే, దాన్ని హేళన చేస్తూ, అయా రైతులను క్షోభ పెడుతున్న అంశాన్ని ఇన్స్పిరేషన్‌గా తీసుకొని రైతుల పక్షాన ఓ సినిమా తియ్యాలను కున్నాం. ఈ సినిమా ఏ పార్టీకి వ్యతిరేకం కాదు, ఏ పార్టీకి అనుకూలం కాదు. అక్కడ మాకు కనిపించింది రైతు కళ్లల్లో కన్నీళ్లు మాత్రమే. ఆ కన్నీళ్లు తుడిచే విధంగా మనం సమాజాన్ని చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఈ సినిమాను నిర్మించాం. ఈ సినిమా ఇంత బాగా రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మా భాను సినిమా కోసం నిజంగా బ్లడ్ పెట్టాడు. సినిమా నేచురల్‌గా ఉండాలి, ప్రతి డైలాగ్ ఇన్స్పిరేషన్‌గా ఉండాలని ఎంతో కేర్ తీసుకున్నాడు. ఈ సినిమా మేం మొదలు పెట్టి రెండేళ్ళవుతోంది. ఒక చిన్న సినిమాగా మొదలుపెట్టి ఇన్నేళ్ళు షూటింగ్ చేసిన సినిమా బహుశా మాదే అయి ఉంటుంది. కొంత మంది పేరున్న నటీనటులు వెనకడుగు వేస్తే నా చిరకాల మిత్రుడు వినోద్ కుమార్ ధైర్యంగా ముందు కొచ్చారు. అలాగే వాణి విశ్వనాథ్, అఖిల్, వీణ, అమృతా చౌదరి, అంకిత ఠాకూర్, స్పెషల్ క్యారెక్టర్ చేసిన వర్మ.. ఇలా సినిమా కోసం పనిచేసిన అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సంగీతం సమకూర్చిన మణిశర్మగారికి, పాటలు రాసిన రాంబాబుకి, సుద్దాల అశోక్‌తేజగారికి, గురుచరణ్‌గారికి ధన్యవాదాలు. అందరి కుటుంబాల్లో ఏదో ఒక తరంలో రైతు ఉండి ఉంటాడు. వారిని గుర్తు తెచ్చుకోండి. మీరందరూ బాధ్యతగా ఫీల్ అయి, ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళ్ళడానికి ప్రయత్నం చెయ్యాలని కోరుకుంటున్నాను" అన్నారు.





# టీమిండియా అత్యంత వృద్ధ క్రికెటర్ కన్నుమూత

దేశంలో అత్యంత వృద్ధ టెస్ట్ క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన టీమిండియా మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ ఇక లేరు. వృద్ధాప్య సమస్యలతో 95 ఏళ్ల వయసులో బరోడాలోని తన నివాసంలో మరణించారు. ఇటీవల 12 రోజులపాటు దత్తాజీరావు ఐసీయూలో ఉన్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. 1952 నుంచి 1961 మధ్య 9 సంవత్సరాలపాటు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన గైక్వా 11 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 4 టెస్టుల్లో టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 1952లో లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి దత్తాజీరావు గైక్వాడ్ అరంగేట్రం చేశాడు. తన చివరి టెస్టును 1961లో చెన్నై వేదికగా పాకిస్థాన్‌తో ఆడాడు. తన అంతర్జాతీయ టెస్ట్ కెరీర్‌లో దత్తాజీ ఒక హాఫ్ సెంచరీ చేశాడు.

ఫస్ట్ క్లాక్ క్రికెట్‌లో బరోడా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన దత్తాజీ 110 మ్యాచ్‌లాడి 36 సగటుతో 5788 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలున్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 249 నాటౌట్‌గా ఉంది. బౌలింగ్‌లో 25 వికెట్లు తీశాడు. 1947 నుంచి 1964 వరకు ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాడు. మొత్తం 17 ఏళ్లపాటు ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడిన దత్తాజీ బరోడా క్రికెట్ జట్టు ఎదుగుదలకు ఎనలేని కృషి చేశాడు. 2016లో 87 ఏళ్ల వయసులో టీమిండియా మాజీ క్రికెటర్ దీపక్ శోధన్ మరణించాడు. ఆ తర్వాత భారతదేశపు అత్యంత పురాతన టెస్ట్ క్రికెటర్‌గా దత్తాజీరావు గైక్వాడ్ గుర్తింపు పొందాడు. కాగా దత్తాజీరావు గైక్వాడ్ మరణానికి మాజీ క్రికెటర్లు సంతాపం తెలుపుతున్నారు. ఇక దత్తాజీరావు కొడుకు అన్షుమాన్ గైక్వాడ్ కూడా క్రికెటరే కావడం గమనార్హం. 1975 నుంచి 1987 మధ్య టీమిండియాకు 40 టెస్టులు, 15 వన్డేల్లో అన్షుమాన్ ప్రాతినిధ్యం వహించాడు.

# వార్నర్ విధ్వంసం.. మూడో టీ20లో విండీస్ గెలుపు





ఆస్ట్రేలియా పర్యటనను వెస్టిండీస్ విజయంతో ముగించింది. పెర్త్ వేదికగా జరిగిన ఆఖరి టీ20లో ఆస్ట్రేలియాపై 37 పరుగుల తేడాతో గెలిచింది. ఆస్ట్రేలియా పర్యటనలో వెస్టిండీస్ రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచులు ఆడింది. ఇందులో గబ్బా వేదికగా జరిగిన రెండో టెస్టుతో పాటు నేటి మ్యాచ్‌తో కలిపి రెండు మ్యాచుల్లోనే విండీస్ గెలవడం గమనార్హం. మిగిలిన అన్ని మ్యాచుల్లో ఆస్ట్రేలియా జట్టు గెలుపొందింది.

ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. విండీస్ బ్యాటర్లలో ఆండ్రీ రసెల్ (71: 29 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్లు), రూథర్‌ఫోర్డ్ (67నాటౌట్: 40 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు) దంచికొట్టారు.

వీరితో పాటు రోస్టన్ ఛేజ్ (37), రోవ్‌మన్ పావెల్ (21) లు రాణించడంతో విండీస్ భారీ స్కోరు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో జేవియర్ బార్ట్‌లెట్ రెండు వికెట్లు తీశాడు. బెహ్రెండోర్ఫ్, స్పెన్సర్ జాన్సన్, ఆరోన్ హార్డీ, ఆడమ్ జంపాలు ఒక్కో వికెట్ పడగొట్టాడు.

భారీ లక్ష్య ఛేదనలో విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ (81: 49 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లు) దంచికొట్టాడు. బౌండరీలతో వెస్టిండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆఖర్లో టిమ్ డేవిడ్ (41 నాటౌట్: 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడినా జట్టును గెలిపించలేకపోయాడు. మిచెల్ మార్ష్ (17), ఆరోన్ హార్డీ (16), జోష్ ఇంగ్లిస్ (1), గ్లెన్ మాక్స్‌వెల్ (12)లు విఫలం అయ్యారు. అయితే వార్నర్ క్రీజులో ఉన్నంతసేపు ఆస్ట్రేలియా ఫేవరేట్‌గానే నిలిచింది. విండీస్ బౌలర్లలో షెఫర్డ్, రోస్టన్ ఛేజ్ చెరో రెండు వికెట్లు, హొసేన్ ఒక వికెట్ పడగొట్టారు.

# నెటిజన్‌పై జస్ప్రీత్ బుమ్రా భార్య సంజన ఆగ్రహం





టీమిండియా పేస్ గన్ జస్ప్రీత్ బుమ్రా భార్య సంజనా గణేషన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. స్పోర్ట్స్ ప్రజెంటర్‌గా, బుమ్రా భార్యగా ఆమె అందరికీ సుపరిచితమే. పెళ్లయ్యాక కూడా ఆమె తన వృత్తిని కొనసాగిస్తోంది. గత సెప్టెంబర్‌లో బిడ్డకు జన్మనిచ్చినప్పటి నుంచి ఉద్యోగానికి కాస్త విరామం ఇచ్చింది. అయితే బుధవారం ప్రేమికుల దినోత్సవం కావడంతో బుమ్రా దంపతులు ఓ సౌందర్య ఉత్పత్తుల కంపెనీ చేసిన ప్రచారం చిత్రంలో నటించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సంజన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ వీడియో చూసిన ఓ నెటిజన్ సంజన శరీరాకృతిపై కామెంట్ చేశాడు. "మీరు చాలా లావుగా ఉన్నారు" అంటూ రాసుకొచ్చాడు. దీంతో సంజన అలా మాట్లాడటానికి సిగ్గుండాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

స్కూల్లో సైన్స్ పుస్తకాంలో చదువుకున్న పాఠాలు గుర్తుండవు కానీ.. మహిళల శరీరాల గురించి మాట్లాడేందుకు ముందుకు వస్తారని ఆమె మండిపడింది. అసలు ఇక్కడి నుంచి వెళ్లిపో అంటూ అతనికి సంజనా వార్నింగ్ ఇచ్చింది. ఈ విషయంపై సంజనాకు పలువురు మద్దతుగా నిలిచారు. ట్రోలర్స్‌కు సంజనా సరైన కౌంటర్ ఇచ్చిందని.. ఆమెలోని ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. సెలబ్రిటీలు అయినంత మాత్రాన వారి మీద ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేసే హక్కు ఉందనుకోవడం సరికాదని కొందరు నెటిజన్లు హితవు పలికారు. కాగా నెటిజన్ల ట్రోలింగ్‌కు కౌంటరివ్వడం సంజనా గణేషన్‌కు ఇది మొదటిసారి ఏంకాదు. 2022లో కూడా ఓ నెటిజన్‌కు ఇలాంటి కౌంటరే ఇచ్చారు.

# కందం తొక్కిన కర్షకులు

- అన్నదాతల 'ఢిల్లీ చలో' ఉద్రిక్తం
- రైతులపై భాష్పవాయువు ప్రయోగం
- వేలాది ట్రాక్టర్లతో పార్లమెంట్ ముట్టడికి యత్నం
- కనీస మద్దతు ధరలకు చట్టబద్ధతకై డిమాండ్







**ఢిల్లీ:** పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం రూపకల్పన, 2020 ఆందోళనల్లో పెట్టిన కేసుల కొట్టివేత తదితర డిమాండ్లతో మంగళవారం నాడు రైతులు పార్లమెంటు వరకు ట్రాక్టర్ ర్యాలీ చేపట్టారు. ఉదయం 10 గంటలకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో దిల్లీకి బయల్దేరారు. అటు సంగ్రూర్ నుంచి మరో బృందం కూడా ఢిల్లీ దిశగా కదిలింది. రైతులు తలపెట్టిన మెగా మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణా మధ్య ఉన్న శంభు సరిహద్దు వద్దకు భారీ సంఖ్యలో వచ్చిన రైతులపై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. దిల్లీ దిశగా కదులుతున్న వారిని అడ్డుకునేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. బాష్పవాయువు ప్రయోగంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. అలాగే బలగాలు డ్రోన్లతో స్మోక్ బాంబ్స్‌ను జారవిడిచారు. దీంతో నిరసనకారులు, మీడియా ప్రతినిధులు పరుగులు పెట్టారు. ఈ క్రమంలోనే పంజాబ్- హరియాణా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను రైతులు బద్దలుకొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. శంభు సరిహద్దు వద్ద ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వేల కొద్దీ ట్రాక్టర్లతో అన్నదాతలు అక్కడికి చేరుకున్నారు. మరికొంత మంది ఇంకా వస్తున్నారు.

**పోలీసుల హై అలెర్ట్**

రైతుల ఆందోళనను భగ్నం చేసేందుకు పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నగర సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించారు. రహదారులపై బహుళ అంచెల్లో బారికేడ్లు ఏర్పాటుచేశారు. పలు చోట్ల కాంక్రీట్ బ్లాక్స్, ఇనుప కంచెలు, మేకులను అడ్డుగా పెట్టారు. ఢిల్లీ అంతటా నెల రోజుల పాటు 144 సెక్షన్ విధించారు. ముందు జాగ్రత్తగా పార్లమెంట్ సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను మూసివేశారు. సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. గాజీపూర్, చిల్లా సరిహద్దుల్లోని హైవేలపై కిలోమీటర్ల మేర వాహనాలు బారులుతీరాయి. ట్రాఫిక్ నెమ్మదిగా కదిలింది. కిలోమీటరు దూరానికే గంటకు పైగా సమయం పట్టడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు.

**ఆరు నెలలకు సరిపడా రేషన్, డీజిల్**

రైతుల ఢిల్లీ చలో కార్యక్రమం నేపథ్యంలో నిఘా వర్గాలు ఒక నివేదికను తయారు చేశాయి. ఆ నివేదిక ప్రకారం ఒక్క పంజాబ్ నుంచే వేల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు బయల్దేరతాయని, వాటిలో అన్నదాతలు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర సామగ్రిని తీసుకువస్తారని తెలిపింది. కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం, పోలీసులు తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. 'సుత్తి, రాళ్లను పగలకొట్టే పరికరాలతో సహా కావాల్సినవన్నీ మా ట్రాలీల్లో ఉన్నాయి. ఆరు నెలలకు సరిపడా రేషన్, డీజిల్‌తో మేం మా ప్రాంతాల నుంచి బయలుదేరాం' అని ఓ రైతు మీడియాకు వెల్లడించారు. ఆయన రెండు ట్రాలీల్లో సామగ్రిని తీసుకొని పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నుంచి దేశ రాజధానికి వస్తున్నారు. తమ యాత్రను భగ్నం చేసేందుకు ట్రాక్టర్లకు డీజిల్ దొరక్కుండా చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. 2020-21లో ఉద్యమించిన రైతులు పలువురు ప్రస్తుత ఆందోళనలో పాల్గొంటున్నారు. అప్పట్లో వారు కొన్ని నెలల పాటు దిల్లీలో చలిని లెక్క చేయకుండా నిరసన చేపట్టారు. హామీ ఇచ్చినట్టుగా కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చలేదని, ఇప్పుడు వాటిని సాధించుకున్నాకే తిరిగి వెనక్కివెళతామని వారు స్పష్టంచేశారు.

**రైతుల ప్రధాన డిమాండ్లు**

-మార్కెట్ ఒడుదొడుకులతో సంబంధం లేకుండా... ఎమ్ఎస్‌పీ భరోసా కల్పిస్తూ చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సోమవారం కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో దీనిపై ఏకాభిప్రాయం కుదరలేదు.

-ఎమ్ఎస్‌పీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, పంట రుణాల మాఫీకి సంబంధించి చట్టపరమైన హామీలు ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటుచేస్తామని కేంద్రం తెలిపింది. ఈ ప్రతిపాదనకు రైతు సంఘాల నాయకులు విముఖత వ్యక్తం చేశారు.

-2020-21లో ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన చర్చల్లో దీనికి కేంద్రం అంగీకరించింది. అలాగే, అప్పటి ఆందోళనల్లో మరణించిన రైతుల కుటుంబాలకు కేంద్రం పరిహారం అందించాలని కోరారు. దీనికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. కానీ, వీటిపై కేంద్రం రెండేళ్ళక్రితమే హామీ ఇచ్చినా... ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- వివాదాస్పద విద్యుత్ చట్టం 2020ని రద్దు చేయాలి. దీనివల్ల విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తే... తమకు అందే రాయితీని కోల్పోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- వీటితోపాటు భూసేకరణ చట్టం 2013ని పునఃవ్యవస్థీకరించడం, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నుంచి వైదొలగడం వంటి డిమాండ్లను కేంద్రం ముందుంచారు.

**మద్దతు ధరలు చట్టం హడావుడిగా చేయలేం : కేంద్ర మంత్రి అర్జున్ ముండా**

రైతుల నిరసన పై కేంద్ర మంత్రి అర్జున్ ముండా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎస్‌పీపై తక్షణమే చట్టం తీసుకురాలేమన్నారు. దీనిపై రైతు సంఘాలు చర్చలకు రావాలని కోరారు. "కొన్ని శక్తులు (విపక్షాలను ఉద్దేశిస్తూ) తమ రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల ఆందోళనను ఉపయోగించుకుంటున్నాయి. దీని పట్ల అప్రమత్తంగా ఉండాలి. కనీస మద్దతు ధరపై హడావుడిగా చట్టాన్ని తీసుకురాలేం. దీనిపై అన్ని వర్గాల వారితో సుదీర్ఘ సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది. అందుకే, రైతు సంఘాలు ఆందోళన విరమించి ప్రభుత్వంతో నిర్మాణాత్మక చర్చల కోసం రావాలి" అని అర్జున్ ముండా సూచించారు. ఈ ఆందోళన అంశంపై ఇప్పటికే కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండాల నేతృత్వంలోని ప్రభుత్వ బృందం... రైతుల ప్రతినిధులుగా వచ్చిన ఎస్‌కేఎం (రాజకీయేతర) నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్, కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్‌సింగ్ పంథేర్ తదితరులతో సోమవారం చర్చలు జరిపింది. రైతులు చేసిన డిమాండ్లలో కొన్నింటికి మంత్రుల బృందం అంగీకారం తెలపగా... ఎంఎస్‌పీకి చట్టబద్ధత పై ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అన్నదాతలు ఆందోళనకు దిగారు.

**మేం అధికారంలోకి రాగానే మద్దతు ధరలకు చట్టబద్ధత: రాహుల్ గాంధీ**

తాము అధికారంలోకి రాగానే పంటల కనీస మద్దతు ధర హామీకి చట్టబద్ధత కల్పిస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ తెలిపారు. "దేశంలోని రైతులకు లబ్ధి చేకూరేలా... స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. దీంతో రైతుల జీవితాల్లో మూడు కీలక మార్పులు జరుగుతాయి. పంటకు కచ్చితమైన ధర లభించడంతోపాటు అప్పుల బాధ తొలగిపోతుంది. రైతుల ఆత్మహత్యలు ఉండవు. వ్యవసాయం లాభసాటిగా మారి... రైతులు సంపన్నులు అవుతారు. ఈ నిర్ణయం దేశంలోని 15 కోట్ల రైతుల కుటుంబాలకు భరోసా ఇస్తుంది. ఇది కాంగ్రెస్ తొలి హామీ" అని రాహుల్ ట్వీట్ చేశారు.

## కోటి సౌర వెలుగులు

- సూర్య ఘర్ పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఉచితంగా నెలకు మూడు వందల యూనిట్ల విద్యుత్



**ఢిల్లీ:** ప్రతి నెలా మూడు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని ప్రధాని మంత్రి మోదీ మంగళవారం ప్రారంభించారు. ఈ పథకం అమలు కోసం అర్హులైన వారు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేలా ఈ పథకాన్ని తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా సామన్య ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గుతుందని మోదీ అన్నారు. 75 వేల కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్ట్‌ను తీసుకొస్తున్నట్లు.. కోటి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని చెప్పారు. ఈ పథకం కింద లభించే సబ్సిడీలను నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేస్తామని, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుండి భారీగా రాయితీలతో రుణాలు పొందవచ్చునని తెలిపారు. ప్రజలపై ఎటువంటి వ్యయ భారం ఉండదని భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఈ పథకానికి ప్రచారాన్ని తీసుకొచ్చేందుకు పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయితీలకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. వారు తమ పరిధిలో రూఫ్‌టాఫ్ సోలార్ వ్యవస్థల ఏర్పాటును ప్రోత్సహించాలని చెప్పారు. ఈ పథకం ద్వారా సామన్యులకు విద్యుత్ బిల్లులు తగ్గడమే కాక ఉపాధి కూడా లభిస్తుందని తెలిపారు. అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

## బీజేపీలో చేరిన అశోక్ చవాన్




**ముంబయి:** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మరాఠా కీలక నేత, మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ బీజేపీలో చేరారు. తాను కమలం పార్టీలో చేరుతున్నట్లు అశోక్ చవాన్ స్వయంగా ప్రకటించారు. " ఈరోజు నా రాజకీయ జీవితంలో కొత్త నాంది. బీజేపీలో చేరడం నా స్వతంత్ర నిర్ణయం" అని చెప్పారు. చవాన్ బుధవారం రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ వేయనున్నట్లు తెలిసింది. చవాన్ 2014-19 మధ్య కాలంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. అయితే అభ్యర్థుల ఎంపిక విషయంలో మరో సీనియర్ నేత నారాయణ పటోలేతో ఉన్న విభేధాలే ఆయన కాంగ్రెస్ పార్టీని వీడేందుకు కారణమై ఉండవచ్చునని అంటున్నారు.
అయితే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నేతలంతా వరుసపెట్టి పార్టీని వీడుతున్నారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా పార్టీకి రాజీనామా చేసి ఏక్‌నాథ్ శిందే శివసేనలో చేరారు. ఇటీవల మరో సీనియర్ నేత బాబా సిద్ధిఖీ పార్టీకి గుడ్ బై చెప్పి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో చేరిపోయారు.

## కోటాలో ఆగని ఆత్మహత్యలు

- చదవ లేక చస్తున్న విద్యార్థులు - ఈ ఏడాదిలో నాలుగో ఘటన

**కోటా:** పోటీ పరీక్షల కోచింగ్‌కు ప్రసిద్ధి చెందిన కోటా పట్టణంలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు అందరిలోనూ ఆందోళన కల్గిస్తున్నాయి. ఆత్మహత్యల నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకున్నా అవి మాత్రం ఆగడం లేదు. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఏడాదిలో ఇది నాలుగో ఘటన కావడం గమనార్హం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్‌కు చెందిన శుభ్ చౌదరి గత రెండేళ్లుగా ఐఐటీ జెఇఇకి సిద్ధమౌతున్నాడు. సోమవారం నాడు జెఇఇ మెయిన్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ పరీక్షలో శుభ్ చౌదరికి ఆశించినన్ని మార్కులు రాలేదు. ఫలితాలు చూసుకున్నాక గదికి వచ్చేసిన అతను సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు శుభ్ కుటుంబానికి సమాచారమిచ్చారు. కోటాకు వివిధ రాష్ట్రాల నుండి చాలా మంది విద్యార్థులు వచ్చి కోచింగ్ తీసుకుంటుంటారు. వీరు ఒత్తిడిని భరించలేకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. రాజస్థాన్ ప్రభుత్వం ఆత్మహత్యల నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతోంది.

# యూఏఈ చేరుకున్న ప్రధాని మోదీ



అబుదాబి: రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం యూఏఈకి చేరుకున్నారు. గౌరవవందనంతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. 2015 నుంచి ఇప్పటివరకు మోదీ ఏడుసార్లు యూఏఈలో పర్యటించారు. ఇదే విషయాన్ని ఆయన తన ఎక్స్(ట్విటర్) ఖాతాలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్-యూఏఈ స్నేహబంధానికి ఇచ్చే ప్రాధాన్యతను ఈ పర్యటనలు వెల్లడిచేస్తున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. "మా సోదరుడు అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయేద్‌తో సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను. అక్కడ తొలి హిందూ దేవాలయాన్ని ప్రారంభించిన ఘనత నాకు దక్కనుంది. అబుదాబిలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడనున్నాను' అని భారత్ నుంచి బయల్దేరేముందు మోదీ పోస్టు పెట్టారు. తమ దేశానికి వచ్చిన మోదీని యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఆత్మీయంగా స్వాగతించారు. అబుదాబిలో వారిద్దరు భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా ఇరువురు చర్చల్లో పాల్గొన్నారు. ఫిబ్రవరి 14న వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అదే రోజు బాప్స్ స్వామినారాయణ్ సంస్థ నిర్మించిన హిందూ ఆలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం ఖతార్ దేశానికి వెళ్లనున్నారు.

**ఫేక్ దొంగతనాలు.. వీసా మోసపు కుట్రలు**

# అమెరికాలో ఇద్దరు ప్రవాస భారతీయుల పనితనం



న్యూయార్క్: దొంగతనాలు వృత్తిగా చేసుకున్నవారిని చూసి ఉంటాం. కానీ నకిలీ దొంగతనాలు చేసేవార్ని మీరు ఎప్పుడైనా చూశారా...కనీసం విన్నారా... కానీ భారత్ దేశం నుండి అమెరికాకు వెళ్లిన ఇద్దరు ఘనాపాటీలు ఇలాంటి మోసాలకు పాల్పడి పోలీసులకు దొరికిపోయారు. అమెరికాలో ఒక నిబంధన ఉంది. ఎవరైనా నేరానికి పాల్పడితే...ఆ నేరం వల్ల ఎవరికైనా మానసికంగా, శారీరకంగా సమస్యలు తలెత్తితే వారు ఒక ప్రత్యేక వీసాను పొందవచ్చు. అది పొందిన వారు అమెరికా పౌరుడిగా జీవించవచ్చు. ఈ నిబంధనను అడ్డం పెట్టుకొని రామ్‌భాయ్ పటేల్, బల్విందర్ సింగ్ అనే ఇద్దరు ప్రవాస భారతీయులు బోస్టన్‌లో ఫేక్ దొంగతనాలను సృష్టించి వీసా మోసపు కుట్రకు తెర తీశారు. వీరు షాపులోకి వెళ్లి పిస్టల్ చూపించి భయపెట్టి క్యాష్ కౌంటర్‌లోని డబ్బును తీసుకెళ్లారు. వారు వెళ్లిన ఐదు నిమిషాలకు ఆ క్యాష్ కౌంటర్‌లోని వ్యక్తి పోలీసులకు సమాచారం ఇస్తాడు. ఈ ఘటనలో తాము మానసికంగా ఇబ్బంది పడినట్లుగా ఆ షాపులోని వ్యక్తులు అధికారులను నమ్మించి ఆ ప్రత్యేక వీసాను పొందుతారు. అయితే దొంగతనం నిజంగా జరగదు. రామ్‌భాయ్, బల్విందర్‌లు ముందుగానే షాపు యజమానితో కుమ్మక్కయి ప్లాన్ చేసుకొని పిస్టళ్లతో వస్తారు. ఈ ఫేక్ దొంగతనాన్ని చేసినందుకు వీరిద్దరికి 20 వేల అమెరికన్ డాలర్లు దక్కుతాయి. ఈ ఫేక్ దొంగతనాలను సాకుగా చూపి ఇప్పటికే ఇద్దరు ప్రత్యేక వీసాలను పొందారు. ఈ తతంగాన్ని పరిశోధించిన మాసాచుచ్ పోలీసులు ఇద్దరు ప్రవాస భారతీయులను పట్టుకోవడంతో కుట్ర అంతా బయటపడింది.

## టీనేజ్ గ్రూపుల మధ్య గ్యాంగ్ వార్

**ఒకరి మృతి, ఐదుగురికి గాయాలు**

న్యూయార్క్: అమెరికాలో మరో కాల్పుల ఘటన చోటు చేసుకుంది. బ్రాంక్స్‌లో ఉన్న మౌంట్ ఎడన్ అవెన్యూ సబ్‌వే స్టేషన్‌లో జరిగిన కాల్పుల్లో ఒకరు మృతిచెందారు. మరో అయిదు మంది గాయపడ్డారు. రెండు టీనేజ్ గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ కాల్పులకు దారి తీసినట్లు తెలుస్తోంది. సబ్‌వే రైలు డోర్లు తెరుచుకున్న సమయంలో కాల్పులు జరిపారు. సాయంత్రం స్కూల్ పిల్లలు, వర్కర్లు ఎక్కువగా రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ఆ సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాధితుల్లో గొడవపడిన వ్యక్తులు కొందరు కాగా, కొందరు స్టేషన్‌లో నిలుచున్న ప్రయాణికులు ఉన్నారు.

# అధ్యక్ష బాధ్యతలకు సిద్ధం.. కమల హారీస్ వెల్లడి

**బైడెన్ ఆరోగ్యంపై ఆందోళన**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఆరోగ్యంపై అందరిలో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా ఆయన జ్ఞాపకశక్తి, వయస్సు సమస్యలతో సతమతమౌతున్నారు. అనేక మీటింగ్‌ల్లో, ప్రెస్ బ్రీఫింగ్‌ల్లో నేతల పేర్ల తప్పుగా పలకడం, ఇతర విషయాలు గుర్తుకు రాక ఇబ్బంది పడడంతో ఆయన అనేక మార్లు సోషల్ మీడియాలో ట్రోల్స్‌కు గురయ్యారు. తాజాగా ఆయన జ్ఞాపకశక్తి, వయస్సు సమస్యలతో ఇబ్బందిపడుతున్నట్లు ఒక నివేదిక వెలువడింది. ఈ నివేదిక వెలువడానికి ముందు అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారీస్ ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అధ్యక్ష బాధ్యతుల స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అమె చెప్పారు. జో బైడెన్ జ్ఞాపకశక్తిపై విమర్శలు వినిపిస్తున్న వేళ అమె చేసిన ప్రకటన ఆసక్తికరంగా మారింది.



అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తులు ఏదైనా కారణం చేత ఆ పదవి నుండి అనూహ్యంగా తప్పుకోవాల్సి వస్తే ఆ స్థానంలోకి ఉపాధ్యక్షులుగా ఉన్న వారు వెళతారు. ఆ రకంగా చూసినప్పుడు ఒక వేళ బైడెన్ తప్పుకుంటే ఆ స్థానంలో కమలాహారీస్ అధ్యక్షురాలి హోదా పొందుతుంది. అయితే అమె సామర్థ్యంపై విమర్శలు వస్తున్నాయి. కాగా ఈ విమర్శలను అమె రెండు రోజుల క్రితం ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తిప్పికొట్టారు. "నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎటువంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ ఆ సంగతి తెలుసు" అని అమె పేర్కొన్నారు. 81 ఏళ్ల వయస్సున్న బైడెన్ జ్ఞాపక శక్తి చాలా తక్కువగా ఉందని ఒక నివేదిక తెలిపింది. ఆయన్ను ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హూర్ ఈ నివేదికను రూపొందించారు. అయితే ఈ నివేదికను డెమోక్రటిక్ పార్టీ తప్పుపట్టింది. కమలా హారీస్ కూడా బైడెన్‌కు మద్దతుగా నిలిచారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ విడుదలయిన ఈ నివేదిక రాజకీయ ప్రేరితమని వారు పేర్కొన్నారు.

# పాకిస్తాన్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు తొలగిన అడ్డంకులు

**నవాజ్ షరీఫ్‌కు బిలావల్ భుట్టో మద్దతు**



లాహోర్: పాకిస్తాన్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగుమమయింది. తాను ప్రధానమంత్రి పదవి పోటీ నుండి తప్పుకొని, నవాజ్ షరీఫ్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు బిలావల్ భుట్టో అంగీకరించారు. అయితే తాము ప్రభుత్వంలో భాగాస్వామ్యం కాబోమని, బయట నుండే మద్దతు ఇస్తామని ప్రకటించారు. దీంతో రెండు రోజులగా ప్రభుత్వ ఏర్పాటులో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోయింది. ఇటీవల ముగిసిన పాకిస్తాన్ స్వారత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకీ సంపూర్ణ మెజార్టీ రాని సంగతి తెలిసిందే. మొదటి స్థానంలో ఇమ్రాన్ ఖాన్ పార్టీ మద్దతుతో గెలిచిన అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ వారికి లభించలేదు. దీంతో రెండు, మూడు స్థానాల్లో ఉన్న పాకిస్తాన్ ముస్లీమ్ లీగ్-నవాజ్ షరీఫ్ పార్టీ, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. వీరికి పాక్ మిలటరీ మద్దతు కూడా లభించింది. అయితే ప్రధాని పదవి ఎవరు చేపట్టాలనే విషయమై ఇరు పార్టీలూ మొదట పట్టుదలతో ఉన్నాయి. తనకు గానీ, తన తమ్ముడైన షెహబాజ్ షరీఫ్ గానీ ప్రధాని మంత్రి పదవి చేపట్టాలని భావిస్తున్నాడు. కానీ పాకిస్తాన్ పీపుల్ పార్టీ మాత్రం ఆ పదవికి యువకుడు, కొత్త ముఖమైన తమ పార్టీ నేత, మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో కుమారుడు బిలావల్ భుట్టోనే చేపట్టాలని డిమాండ్ చేస్తోంది. దేశంలో 30 శాతం మంది జనభా యువతే కాబట్టి, భుట్టో ఎంపిక వారి ఆశలను ప్రతిబింబిస్తుందని ఆ పార్టీ అంటోంది. గత వారంతంలో ఈ రెండు పార్టీలు ప్రభుత్వ ఏర్పాటుపై రెండుసార్లు చర్చలు జరిపాయి. కానీ ఎటూ తేలలేదు. ప్రధాన మంత్రి పదవి ఎవరూ చేపట్టాలనే దానిపై ఇరువురు అంగీకారానికి రాలేకపోయారు. కాగా ప్రభుత్వ ఏర్పాటుపై ఇతర పార్టీలతో చర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పాకిస్తాన్ పీపుల్ పార్టీ ప్రతినిధి రెహ్మాన్ చెప్పారు. పాకిస్తాన్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితి తొలగించి అభివృద్ధి వైపు దేశాన్ని నడిపించేందుకు తమ రెండు పార్టీలు ప్రాధమికంగా అంగీకరించాయని, అయితే ప్రధాని మంత్రి పదవిపై ఇంకా తేలాల్సి ఉందని నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు. కాగా బిలావల్ భుట్టో ఒక మెట్టు దిగేందుకు అంగీకరించడంతో ప్రభుత్వ ఏర్పాటు సాఫీగా జరగబోతోంది.

# ఐరాస ఏజెన్సీ కార్యాలయాలపై ఇజ్రాయెల్ చర్యలు



గాజా : గాజాలో పాలస్తీనా యుద్ధబాధితుల పునరావాసం, సాయం కోసం పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ 'యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ'పై ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది. తమ భూభాగంలోని ఆ సంస్థ కార్యాలయాలను తక్షణమే మూసేయాలని ఆ దేశ హౌసింగ్, నిర్మాణశాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు... ఆ సంస్థతో ఉన్న కాంట్రాక్టులనూ నిలిపివేయాలని అందులో పేర్కొన్నారు. ఈ ఆదేశాల ప్రకారం సంస్థ ఇజ్రాయెల్‌లో లీజుకు తీసుకొన్న, ఉపయోగిస్తున్న భూభాగాలను ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ సంస్థ పాలస్తీనా శరణార్థులకు ఆహారం, నీరు వంటివి సరఫరా చేస్తుంది. యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏకు చెందిన మొత్తం 13,000 మంది ఉద్యోగుల్లో 12 మంది అక్టోబర్ 1న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిలో పాల్గొన్నట్లు ఆధారాలు దొరికాయి. ఓ మహిళ కిడ్నాప్‌లోనూ వీరి హస్తం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఏజెన్సీ వారిని విధుల నుంచి తొలగించింది. కానీ, దాదాపు డజనుకు పైగా దేశాలు ఈ ఘటనతో అప్రమత్తమై ఆ సంస్థకు 450 మిలియన్ డాలర్ల నిధులను నిలిపివేశాయి. దాని 2024 బడ్జెట్‌లో ఈ మొత్తం సగానికి సమానం. అన్నిటి కంటే ముఖ్యంగా యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ ప్రధాన కార్యాలయం కిందే భారీ సొరంగాన్ని ఐడీఎఫ్ దళాలు ఇటీవలే గుర్తించాయి. దీనిలో హమాస్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఉన్నట్లు తేలింది. వీటికి సంబంధించిన సర్వర్లు కూడా ఇక్కడే ఉన్నాయి. భారీగా మందుగుండు, ఆయుధాలను గుర్తించారు. ఈ ఏజెన్సీకి థామస్ వైట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ భవన కాంపౌండ్ నుంచి నిత్యం భారీ ఎత్తున ట్రక్కుల్లో మట్టిని బయటకు తరలిస్తున్నా... తనకు ఈ సొరంగం గురించి తెలియదనడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ నేపథ్యంలో చర్యలు మొదలుపెట్టింది.

# టిక్‌టాక్‌లోకి బైడెన్

**విమర్శలు ఎక్కుపెట్టిన రిపబ్లికన్లు**






వాషింగ్టన్: రానున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో యువ ఓటర్లను అకర్షించేందుకు గాను చైనాకు చెందిన సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ చేరారు. అందులో వరుసగా పోస్టులు కూడా పెడుతున్నారు. అయితే దీనిపై అమెరికాలో విమర్శలు వినిపిస్తున్నాయి. టిక్‌టాక్ యాప్ అమెరికా జాతీయ భద్రతకు ప్రమాదకరమని, గతంలోనే అనేక మార్లు ప్రభుత్వం ఈ విషాయన్ని పేర్కొందని, ఏడాది క్రితం వైట్ హౌస్ ఈ యాప్‌ను నిషేధించిందని, అటువంటి యాప్‌ను బైడెన్ ఎలా వాడతారని రిపబ్లికన్లు మండిపతున్నారు. చైనాకు చెందిన యాప్‌ను అమెరికా అధ్యక్షుడే వాడడం అనేక రకాల భద్రతా పరమైన సమస్యలు తీసుకువస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైట్‌హౌస్ సైతం టిక్‌టాక్ వాడకంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఎన్నికల అంశాలపై తమకు మాట్లాడే హక్కు లేదని, అయినప్పటికీ టిక్‌టాక్ యాప్ తప్పుడు సమాచారాన్ని ప్రచారంలో పెడుతుందని వైట్‌హౌస్ ప్రతినిధులు పేర్కొన్నారు.